# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ | బుధవారం 7-12-2022 | RNI No.52865/93·Postal No\.H/SD/258/2021-2023 | ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 | సంపుటి :29 | సంచిక: 92 | పేజీలు:6 | వెల: రూ.1/-

## నూతన జిల్లాల ఏర్పాటుతో ఉపాధి అవకాశాలు

వనపర్తి డిసెంబర్ 6 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: నూతన జిల్లాల ఏర్పాటుతో ఉపాధి అవకాశాలు పెరిగాయని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి తెలిపారు. జిల్లా కేంద్రంలోని 30వ వార్డులో రూ.2.10 కోట్లతో నిర్మించనున్న సీసీ రహదారికి, నాగవరం తండా సమీపంలో రూ.25 లక్షలతో 29 గుంటలలో నిర్మించబోయే రిజిస్ట్రేషన్ కార్యాలయానికి మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రం భౌగోళికంగా నలువైపులా వేగంగా విస్తరిస్తుందని వివిధ రకాల ద్విచక్ర వాహనాలు, కార్ల షోరూంలు, మార్కెట్లు, మాల్స్ ఏర్పాటు అవుతున్నాయని తెలిపారు. దానికి అనుగుణంగా మౌళిక సదుపాయాలను ఏర్పాటుచేస్తామని వెల్లడించారు. ఏడాదిన్నరలోపు వనపర్తి సమీపంలో ఆహారశుద్ధి పరిశ్రమలు నెలకొల్పుతామన్నారు. సీఎం కేసీఆర్ అద్భుతమైన ఆలయం నిర్మించారని, స్థానికంగా ఆలయాల నిర్మాణానికి తన వంతు సహకారం అందిస్తానని వెల్లడించారు. ఈ నెల 12 తర్వాత వనపర్తిలోని ప్రతి రోజూ రెండు వార్డుల చొప్పున పర్యటించి సమస్యలు పరిష్కరిస్తానని వివరించారు. అంతర్గత రహదారులు ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేస్తామని అన్నారు. అంతకు ముందు భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి నివాళులు అర్పించారు.

## ఎస్సీ మహిళలకు బ్యూటీషన్ కోర్టులో ఉచితంగా శిక్షణ

హైదరాబాద్ డిసెంబర్ 6 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని రోషిని ఫౌండేషన్ మహిళలకోసం ఓ సువర్ణావకాశాన్ని ప్రకటిం చింది. రోషిని ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎస్సీ మహిళలకు ఉచితంగా బ్యూటీషన్ కోర్టులో శిక్షణ పడినట్లు రోషిని ఫౌండేషన్ డైరెక్టర్ ఎస్.కె కార్టూన్ తెలిపారు. ఈ అద్భుతమైన అవకాశాన్ని ఎస్సీ మహిళలు వినియోగించుకోవాలని ఆమె కోరారు. దరఖాస్తులు చేసుకానీ వారు ఈనెల 10వ తేదీ లోగా దరఖాస్తులు చేసుకోవాలని ఆమె తెలిపారు. వివరాలకు 9 7 0 4 5 60780 నెంబర్ ను సంప్రదించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

## పదో తేదీన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం

హైదరాబాద్ డిసెంబర్ 6 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );ఈ నెల పదో తేదీన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ప్రగతిభవన్‌లో జరుగనున్నది. ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అధ్యక్షత వహించే ఈ సమావేశంలో.. ధాన్యం కొనుగోళ్లను మరింత ముమ్మరం చేయడంపై చర్చించే అవకాశం ఉన్నది. రైతుబంధు నిధుల విడుదల, దళితబంధు పథకం అమలు తదితర అంశాలపైనా ఈ సమా వేశంలో చర్చించే అవకాశం ఉన్నది. అలాగే సొంత జాగలు ఉన్న బలహీన వర్గాలకు ఇండ్లు కట్టుకునేందుకు ఆర్థిక సహాయం చేస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదివారం మహబూబ్‌నగర్ సభలో ప్రకటించారు. దీనిపై కుడా చర్చించే అవకాశం ఉన్నది. శనివారం ముఖ్యమంత్రి కేసీఆర్ అధ్యక్షతన జరిగే క్యాబినెట్ సమావే శానికి వివిధ శాఖల మంత్రులు హాజరుకానున్నారు.

## దళిత బంధు యూనిట్లతో ఆర్థికంగా ఎదగాలి

ఖమ్మం, డిసెంబర్ 6 : (నేటినిజం ప్రతినిధి): దళితబంధు యూనిట్లతో ఆర్థికంగా ఎదగాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం కలెక్టర్ చింతకాని మండలం రామకృష్ణాపురం, ఆనంతసాగర్ గ్రామాల్లో పర్యటించి, గ్రౌండింగ్ అయిన దళితబంధు యూనిట్ల నిర్వహణను క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దళితబంధు పథకంతో నెలకొల్పిన యూనిట్లను మంచిగా నిర్వహించుకుంటూ ఆర్థికంగా అభివృద్ధి చెందాలని లబ్ధిదారులకు సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గ్రామాల్లో గ్రౌండింగ్ అయిన జిరాక్స్, డిటిపి సెంటర్, కాంక్రీట్ లిఫ్టర్, జెసిబి, గొర్రెలు, టెంట్ హౌస్, గూడ్స్ ట్రాలీ, డీజే, ఎలక్ట్రికల్ షాప్, కార్లు మొదలగు యూనిట్లు పరిశీలించి, లబ్ధిదారులతో యూనిట్ల అభివృద్ధి గురించి, లాభాల గురించి అడిగి తెలుసుకున్నారు. యూనిట్ల మంజూరుకు ముందు ఏం చేసేవారు, అప్పుడు ఆర్థిక స్థితి ఎలా ఉంది, ప్రస్తుతం ఎలా ఉంది అడిగి తెలుసుకున్నారు. యూనిట్ల నిర్వహణ స్వయంగా చేసుకోవాలని, అప్పుడే లాభదాయకంగా ఉంటుందని అన్నారు. నిర్వహణ విషయమై శిక్షణ ఇచ్చినట్లు, అవసరమైతే అధికారుల సహాయ సహకారాలు తీసుకోవాలన్నారు. పశువైద్యులు గ్రామాల్లో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి, గ్రౌండింగ్ అయిన గొర్రెలు, డెయిరీ యూనిట్లకు కావాల్సిన చికిత్సలు అందించాలని, వాటి నిర్వహణ విషయమై లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని అన్నారు. యూనిట్ల నిర్వహణకు మంజూరు మొత్తం నుండి వాడరాదని, యూనిట్ల ద్వారా వచ్చే ఆదాయంతోనే నిర్వహించాలని అన్నారు. దళిత బంధు యూనిట్లను మరింత అభివృద్ధి చేసుకోవడంతో పాటు మరికొందరికి ఉపాధి కల్పించేలా ఎదగాలన్నారు. మొదటి దశలో యూనిట్లను గ్రౌండింగ్ చేసేందుకు డబ్బులు ఇచ్చామని, మిగిలిన మొత్తం మంజూరుకు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. లాభాదాయకమైన యూనిట్లను నెలకొల్పి లబ్ధిదారులు స్వయంకృషితో యూనిట్లను బాగా అభివృద్ధి చేసుకోని, మరికొంతమందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని అన్నారు. ఆనంతసాగర్ గ్రామంలో దళితబంధు పథకం ద్వారా నారపోగు లక్ష్మికి మంజూరయిన కార్ ను కలెక్టర్ అందించారు. అంతకుముందు కలెక్టర్, భారతరత్న డా. బి.ఆర్. అంబెడ్కర్ వర్ధంతిని పురస్కరించుకుని రామకృష్ణాపురం గ్రామ పంచాయితీ కార్యాలయం, ఆనంతసాగర్ గ్రామంలోని డా. బి.ఆర్. అంబెడ్కర్ విగ్రహాల వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ యూనిట్ల పరిశీలన కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడి ఇ. శ్రీనివాసరావు, జిల్లా రవాణాధికారి టి. కిషన్ రావు, జిల్లా బిసి సంక్షేమ అధికారిణి జ్యోతి, జిల్లా సహకార అధికారి విజయ కుమారి, జిల్లా పశుసంవర్ధక అధికారి డా. వేణు మనోహర్, జిల్లా వ్యవసాయ అధికారిణి సరిత, ఇఇ పీఆర్ కెవికె. శ్రీనివాస్, చింతకాని మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు, తహసీల్దార్ మంగిలాల్, గ్రామ సర్పంచ్ లు కుటుంబ రావు, మంగతాయమ్మ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## మళ్లీ ముఖ్యమంత్రి అయ్యేది కేసీఆరే.. వచ్చేది తెలంగాణ ప్రభుత్వమే : కేటీఆర్



హైదరాబాద్, డిసెంబర్ 6: తెలంగాణలో మళ్లీ వచ్చేది తెలంగాణ ప్రభుత్వమేనని, ముఖ్యమంత్రి అయ్యేది కేసీఆరేనని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి కేటీఆర్ అన్నారు. ఎల్‌బీనగర్‌లో పలు అభివృద్ధి పనులకు మంత్రి కేటీఆర్ ప్రారంభోత్సవం చేసిన కేటీఆర్, అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈ వ్యాఖ్యలు చేశారు. 'నాగోల్, ఎల్‌బీ నగర్ వరకు మెట్రో పూర్తయ్యింది. నాగోల్ నుంచి ఎల్‌బీనగర్ మధ్య ఐదు కిలోమీటర్ల మార్గాన్ని రెండో ఫేజ్‌లో కలిపే ప్రయత్నం చేస్తాం. రేపే చేస్తామని చేయలేదని అంటారు. అందుకే ముందుగానే చెబుతున్నా. నాకు తెలుసుకు, మీకు తెలుసు. మళ్లీ ముఖ్యమంత్రి అయ్యేది సీఎం కేసీఆరే.. వచ్చేది టీఆర్ఎస్ ప్రభుత్వమే.. వచ్చే ఎన్నికల తర్వాత ఎల్‌బీనగర్ నుంచి హయత్‌నగర్ వరకు మెట్రోను విస్తరిస్తాం. ఆ దిశగా ప్రజారవాణాను విస్తరించే ప్రయత్నం చేస్తాం. టిమ్స్ ఆసుపత్రి గడ్డి అన్నారంలో రాబోతుంది' అన్నారు.

## సీఎం కేసీఆర్ బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించిన మంత్రులు

హైదరాబాద్, డిసెంబర్ 6: రెండో దశ మెట్రో రైలు పనులకు ఈ నెల 9వ తేదీన ముఖ్యమంత్రి కేసీఆర్ భూమి పూజ చేయనున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో రాజేంద్రనగర్‌లోని పోలీసు గ్రౌండ్స్‌లో బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ బహిరంగ సభ ఏర్పాట్లను మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, మహమూద్ అలీ, సబితా ఇంద్రారెడ్డి, మల్లారెడ్డి కలిసి పరిశీలించారు.

ఈ సందర్భంగా మంత్రి తలసాని మాట్లాడుతూ.. రెండో దశ మెట్రో లైన్ గొప్ప ప్రాజెక్టు అని పేర్కొన్నారు. మైండ్ స్పేస్ జంక్షన్ నుండి శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ వరకు 31 కిలోమీటర్ల మెట్రో రైలు లైన్ నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. ఇప్పటికే 93 కిలోమీటర్ల మేర మొదటి దశలో మెట్రో రైలు సేవలు అందుతున్నాయన్నారు. మైండ్ స్పేస్ జంక్షన్ వద్ద రెండో దశ పనులకు కేసీఆర్ శంకుస్థాపన చేస్తారని తెలిపారు. అనంతరం రాజేంద్ర నగర్ పోలీస్ గ్రౌండ్‌లో జరిగే బహిరంగ సభలో సీఎం ప్రసంగిస్తారని తలసాని స్పష్టం చేశారు.



## ప్రవీణ్ కుమార్‌పైన పెట్టిన అక్రమ కేసును భేషరతుగా ఎత్తివేయాలి

**-వెంటనే ఆయనను విధులకు అనుమతించాలి**

**-ప్రభుత్వ ఉద్యోగులపై ఏసీబీ బనాయించిన కేసులను త్వరగా పరిష్కరించాలి**

**-ఉద్యోగులపై ఏసీబీ పరిధిని దాటి దౌర్జన్యాలు చేస్తూ అవమానాలపాలు చేస్తుంది**

**-తెలంగాణా ఉద్యోగుల సంఘం**

హైదరాబాద్ డిసెంబర్ 6 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );తెలంగాణ, ఉద్యమకారుడు, ప్రభుత్వ ఉద్యోగి జల్పల్లి మున్సిపల్ కమిషనర్ జి. ప్రవీణ్ కుమార్ ఇంటికి విచారణ పోయిన ఏసీబీ అధికారులు, భౌతిక దాడులు మరియు ఘోరమైన అవమానమని తెలంగాణా ఉద్యోగుల సంఘం పేర్కొంది. మంగళవారం సోమాజీ గూడా ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశం లో హోనరరీ ఛైర్మన్ఏ. పద్మాచారి, సంఘం ప్రతినిధులు కృష్ణ మూర్తి, సురేష్, డాక్టర్ త్రివిక్రమ్ లతో కలిసి మాట్లాడారు. జులై మొదటి వారంలో జల్పల్లి మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్ కుమార్ ఇంటిపై ఏసీబీ తనిఖీలను నిర్వహించింది. ఆ సమయంలో అధికారులు జరిపిన దాడుల సందర్భంగా అధికారి పై ఏసీబీ/డి.ఎస్.పి.జి. శ్రీనివాసులు ఏసీబీ/సీ.ఐ. ఆకుల శ్రీనివాస్ పలుమార్లు దాడి చేసినట్లు వీడియోలో స్పష్టంగా కనపడుతుంది. జ ప్రవీణ్ కుమార్ భార్య పిల్లల పైన కూడా భౌతిక దాడులు చేసి చెప్పిన చోట సంతకాలు పెట్టాలని పదునైన చాకుతో బెదిరించి ఒక రూమ్ లో 45 నిమిషాల పాటు బంధించి మగ వ్యక్తి అయిన డి.ఎస్.పి టార్చర్ పెట్టి ఆమె మనోభావాలు దెబ్బతినే విధంగా ప్రవర్తించారని తన కొడుకు ఫోన్ను ఎం.రేణుక దాచిపెట్టి ఎఫ్ఐఆర్ రిపోర్టులో వాటి గురించి ఏమీ రాయలేదు. ఆ దృశ్యాలు రికార్డు అయ్యాయని వారు పేర్కొన్నారు. చివరకు జి. ప్రవీణ్ కుమార్ తన పిల్లలకు ఆకలి అవుతుందని చెప్పినలెక్కచేయకుండా వారి భోజనం లాక్కొని ఏసీబీ అధికారులు తిన్న దృశ్యాలు కూడా అందులో ఉన్నాయి ఇలా రికార్డు కానివి, చెప్పలేనివి చాలా ఉన్నాయన్నారు.

అదేవిధంగా జి. ప్రవీణ్ కుమార్ బావమరిది భార్య ఎస్సై అని బూతులు తిడుతూ, మాల దానివైనా నీకు ఖ.ఊఆ డాక్టరేట్ ఎందుకు అని తిట్టారు. జ ప్రవీణ్ కుమార్ ఉద్యమ సమయంలో కేసీఆర్ పిలుపుమేరకు పనిచేస్తూ సిమాంధ్ర నేతల కుట్రలను తిప్పికొడుతూ తెలంగాణ కోసం అహర్నిశలు శ్రమించారు మన తెలంగాణలో ఇంతటి ఘోరమైన అవమానం అందర్నీ కలిసి వేసిందని వారు ఆవేదన వ్యక్తం చేసారు. జి . ప్రవీణ్ కుమార్ కు ముఖ్యమంత్రి కేసీఆర్,కేటీఆర్ అంటే ఎనలేని అభిమానం 2009 నుండి 2013 వరకు సమైక్య రాష్ట్రంలో హోమ్ మినిస్టర్ వద్ద పిఏ గా విధులు నిర్వహిస్తూ కేసీఆర్ చెప్పిన విధంగా తెలంగాణ ఉద్యమకారులకు చేయూతనిచ్చారు. వందలాదిమంది విద్యార్థులు ఉద్యమంలో పాల్గొని అక్రమ కేసుల్లో ఇరుక్కున్న వారికి భోజన సదుపాయాలు కల్పించి వారికి అండగా నిలిచి బెయిల్ మంజూరు చేయించిన వ్యక్తి. ఆత్మ బలిదానాలు వద్దు అని స్వచ్ఛంగా ప్రచారం చేసిన వ్యక్తి ఆనాడు తెలంగాణ ఉద్యమంలో ఉద్యోగులను ఏకం చేసి స్వచ్ఛందంగా ప్రభుత్వ కార్యాలయాలకు తాళాలు వేసి కొన్ని నెలల పాటు నిరసన తెలిపి నాలుగు నెలల జీతం కోల్పోయిన వ్యక్తి . తన 27 సంవత్సరాల ప్రభుత్వ సర్వీస్ లో ఒక్క రిమార్కు కూడా లేకుండా అద్భుతంగా ప్రజలకు, ప్రభుత్వాలకు సేవలు అందించి పలుమార్లు ప్రభుత్వం చే ప్రశంసలు పొందారు. మొన్నటికి మొన్న ముఖ్యమంత్రి కేసీఆర్ గారి ఆదేశాల మేరకు కరోనా వ్యాధిగ్రస్తులకు అండగా నిలబడి రాష్ట్రస్థాయి, జిల్లా స్థాయి కాల్ సెంటర్లు ఏర్పాటు చేసి వారికి ఆక్సిజన్, టాబ్లెట్సర్, భోజన సదుపాయాలు కల్పించి జల్పల్లి మున్సిపల్ పరిధిలో ప్రజలకు అండగా నిలబడ్డారన్నారు.. గౌరవనీయ ముఖ్యమంత్రి కేసీఆర్ కేటీఆర్, సబితా ఇంద్రారెడ్డి మరియు పద్మారావు గౌడ్ అడుగుజాడల్లో నీతిగా నిజాయితీగా రాష్ట్ర ప్రభుత్వంకు పని చేస్తున్న ప్రవీణ్ కుమార్ ను ఓర్వలేక కొందరు తమ స్వార్థం కోసం ఏసీబీతో కుట్రలు చేసి ఆయన మీద బురదజల్లే ప్రయత్నం చేశారని తెలిపారు. వీటిలో భాగంగా కెమెరాలను సీసీటీవీ, ఫర్నిచర్లనుపగలగొట్టి ఆయనపై ఆయన భార్య పిల్లలపైభౌతిక దాడులు చేశారు. దాదాపు 14 గంటల పాటు ప్రతి నిమిషం సీక్రెట్ కామెరాలలో రికార్డు అయింది. వీటి అన్నిటిని ఆధారాలతో ఏసీబీ అధికారులపై కేసు పెట్టడానికి ఆదేశాలు ఇవ్వాలని హైకోర్టులో పిటిషన్ వేయడం జరిగింది. సంబంధిత అధికారుల పైన చట్టరీత్య చర్యలు తీసుకుంటూ భేషరతుగా జి ప్రవీణ్ కుమార్ పైన పెట్టిన అక్రమ కేసును ఎత్తివేస్తూ వెంటనే విధులకు అనుమతించవలసిందిగా వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు.

తెలంగాణ సాధనలో క్రియాశీలక పాత్ర పోషించిన ఉద్యమకారులు అయినటువంటి కొంతమంది ఉద్యోగులపై ఏసీబీ అధికారులు వారి పరిధిని దాటి దౌర్జన్యాలు చేస్తూ ఉద్యోగులను అవమానాలపాలు చేయడం జరుగుతున్నది. ముఖ్యమంత్రి ఐ. చంద్రశేఖర రావు ఆదేశాలను కూడా ఉల్లంగిసస్తా అసాంఘిక వ్యక్తులపై ఏ విధంగా వ్యవహరిస్తారో ఆ విధంగా ఉద్యోగులపై ఏసీబీ అధికారులు వ్యవహరించడాన్ని తెలంగాణ ఉద్యోగుల సంఘం తరపున వారు తీవర్నా ఖండించారు. బంగారు తెలంగాణ సాధనకై సుదీర్ఘంగా పనిచేస్తున్న ఉద్యోగులపై పారదర్శకంగా ఉండాలని అక్రమ కేసులు బనాయించరాదని చాలాసార్లు ఉద్యోగుల సమావేశాల్లో కె. చంద్ర శేఖర్ రావు తెలియజేయడమైనది. అయినా తీరు మార్చుకోకుండా ఏసీబీ లో పనిచేస్తున్న కొందరు అధికారులు వారు కూడా ఉద్యోగులు అనే విషయాన్ని మరిచి, సంబంధంలేని వ్యక్తులు ఇచ్చిన దరఖాస్తులకు స్పందించి ఏసీబీ అధికారులు వివక్షణ కోలిపోయి ఎలాంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా ఉద్యోగికి సంజాయిషీ ఇచ్చే అవకాశం లేకుండా వారికి సంబంధించిన బంధుమిత్రులపై ఒత్తిడిని తీసుకొని వచ్చి వారి ఆస్తులు నగలు మరియు నగదు అన్నిటిని ఉద్యోగికి సంబంధించినవిగా ఒప్పుకోమని ఒత్తిడి చేయడం విచక్షణారహితంగా వ్యవహరించి బెదిరించి సంతకాలు చేయించుకోవడం జరుగుతున్నది. ఒత్తిడిని అధిగమించలేని సున్నిత మనస్తత్వం కలిగిన ఉద్యోగులు కొందరు గతంలో ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనలు కూడా ఉన్నాయన్నారు. ఏసీబీ విచారణలో ఉన్న ఉద్యోగులు సంవత్సరాల తరబడి కేసులు పరిష్కారం కాని కారణంగా పెన్షన్ తీసుకోకుండా చనిపోతున్నారు. వారి కుటుంబాలు అస్తవ్యస్తం అవుతున్నాయి చివరకు నేరం రుజువు కాకుండా ఉన్న సందర్భాలు చాలా ఉన్నాయి కావున ఏసీబీ వారు బనాయించిన కేసులను త్వరగా పరిష్కరించి వారి కుటుంబాలను ఆదుకోవాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరారు.




## తమిళనాడుకు భారీ వర్ష సూచన.. 13 జిల్లాలకు రెడ్ అలర్ట్ ..!

హైదరాబాద్, డిసెంబర్ 6: తమిళనాడు రాష్ట్రంలోని 13 జిల్లాలకు ఐఎండీ రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఉపరితల ఆవర్తనం ప్రభావంతో దక్షిణ అండమాన్ సముద్రంలో ఏర్పడిన అల్పపీడనం తుపానుగా మారే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఇది బుధవారం నాటికి నైరుతి బంగాళాఖాతంలోకి చేరుకోనుంది. దీని ప్రభావంతో డిసెంబర్ 8న తమిళనాడు రాష్ట్రంతో పాటు పుదుచ్చేరిలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది.

ఈ మేరకు తమిళనాడు రాష్ట్రంలోని విల్లుపురం, చెంగల్పట్టు, కడలూర్, కాంచీపురం, తిరువళ్లూరు, అరియలూరు, పెరంబలూర్, చెన్నై, కళ్లకురిచ్చి, మైలదుతురై, తంజావూర్, తిరువరూర్, నాగపట్నం జిల్లాలకు ఐఎండీ రెడ్ అలర్ట్ జారీ చేసింది. భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్న వాతావరణశాఖ హెచ్చరికల నేపథ్యంలో ఆరు ఎన్డీఆర్ఎఫ్ బృందాలు రాష్ట్రానికి చేరుకున్నాయి.

ఉపరితల ఆవర్తనం ప్రభావంతో ఇవాళ తమిళనాడు, పుదుచ్చేరి, కారైకల్ ప్రాంతంలో ఒకటి రెండు చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. బుధవారం (డిసెంబర్ 7)న తమిళనాడు, దాని తీర ప్రాంతమైన పుదుచ్చేరి, కారైకల్ ప్రాంతంలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. భారీ వర్ష సూచన నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

## విశాఖ మహిళా హత్య కేసును ఛేదించిన పోలీసులు

అమరావతి: డిసెంబర్ 6: విశాఖ నగరంలో సంచలనం కలిగించిన మహిళా హత్య కేసును పోలీసులు ఛేదించారు. రెండు రోజుల క్రితం మధురనగర్‌లోని ఓ ఇంటి వాటర్ డ్రమ్‌లో మహిళ మృత దేహం లభ్యమైంది. కేసు నమోదు చేసిన పోలీసులు గంటల వ్యవధిలో మహిళ మృతదేహాన్ని గుర్తించారు.

మృతురాలు శ్రీకాకుళం జిల్లాకు చెందిన బమ్మిడి ధనలక్ష్మిగా గుర్తించారు . రిషి అనే వ్యక్తి మహిళను హత్య చేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ప్రాథమికంగా లభించిన సమాచారం వివరాలను నగర సీపీ వెల్లడించారు.

గతంలో శ్రీకాకుళం బస్టాండ్‌లో రిషి, ధనలక్ష్మి మధ్య పరిచయం ఏర్పడిందని దీంతో ఆమెను మధురవాడలోని తన నివాసానికి తీసుకెళ్లాడని తెలిపారు.

కొన్నాళ్ల తర్వాత రిషిని ఆమె డబ్బులు డిమాండ్ చేయడంతో తమ విషయం అందరికీ తెలుస్తుందని ఆమెను చున్నీతో హత్య చేశాడు. మృతదేహం నుంచి వాసన రాకుండా పకడ్బందీగా ప్లాస్టిక్ కవర్‌లో చుట్టి ప్లాస్టిక్ డ్రమ్‌లో ఉంచి ఇంటికి తాళం వేసి వెళ్లాడు.

ఇంటి యజమాని అద్దె కోసం పలుమార్లు రిషిని అడగగా పుట్టింటికి వెళ్లిన తన భార్య వచ్చాక ఇంటి అద్దె చెల్లిస్తానని బుకాయించాడు. ఏడాదిగా అద్దె కట్టకపోవడంతో ఖాళీ చేయించేందుకు ఇంట్లోకి వెళ్లిన యజమాని ప్లాస్టిక్ డ్రమ్‌లో ఉన్న మృతదేహాన్నిగుర్తించి పోలీసులకు సమాచారం అందించాడు.

దీంతో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. నిందితుడిని అరెస్టు చేశాక మరిన్ని వివరాలు రాబడతామని సీపీ వెల్లడించారు.




## ఈ నెలలో భారత్ రానున్న జూనియర్ ట్రంప్.. వ్యాపారం విస్తరించే అవకాశం

న్యూఢిల్లీ, డిసెంబర్ 6: అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కుమారుడు జూనియర్ ట్రంప్ ఈ నెలలో భారత్‌లో పర్యటించనున్నారు. భారత్‌లో తన వ్యాపారాలను విస్తరించే యోచనలో ఉన్నట్లు తెలుస్తున్నది. ప్రస్తుతం భారతదేశంలో ట్రంప్ టవర్ ఢిల్లీ–ఎన్‌సీఆర్, ట్రంప్ టవర్ కోల్‌కతా, ట్రంప్ టవర్ పుణె, ట్రంప్ టవర్ ముంబై అనే నాలుగు ట్రంప్ ప్రాజెక్టులు ఉన్నాయి. భారత్‌లో పంచశీల్ రియాల్టీతో కలిసి పుణెలో ట్రంప్ ఆర్గనైజేషన్ ఇప్పటికే ఒక లగ్జరీ ప్రాజెక్టును పూర్తి చేసింది. అలాగే, ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న ముంబైలోని హౌసింగ్ ప్రాజెక్ట్ కోసం 2014 లో లోధా గ్రూప్‌తో ఒప్పందం చేసుకున్నది.

ది ట్రంప్ ఆర్గనైజేషన్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్‌గా డొనాల్డ్ జూనియర్ ట్రంప్ ఉన్నారు. ఈ సంస్థ భారతీయ రియల్ ఎస్టేట్ మార్కెట్‌లో తన ప్రాజెక్టులను విస్తరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకున్నట్లుగా తెలుస్తున్నది. జూనియర్ ట్రంప్ భారత పర్యటన సందర్భంగా ఈ ప్రాజెక్టులను ప్రకటించవచ్చని మార్కెట్ వర్గాలు చెప్తున్నాయి. న్యూయార్క్‌కు చెందిన ట్రంప్ ఆర్గనైజేషన్ ముంబైకి చెందిన ట్రిబెకా డెవలపర్స్‌తో భాగస్వామ్యం ద్వారా భారతీయ రియల్ ఎస్టేట్ మార్కెట్‌లోకి ప్రవేశించింది.

'ట్రంప్' బ్రాండ్ క్రింద లగ్జరీ ప్రాజెక్టులను నిర్మించడానికి జూనియర్ ట్రంప్ ఆధ్వర్యంలోని సంస్థ.. ట్రిబెకా డెవలపర్స్, లోధా గ్రూప్‌తో పాటు అనేక స్థానిక డెవలపర్లతో ఒప్పందం కుదుర్చుకున్నది. ఇప్పటివరకు నాలుగు లగ్జరీ ప్రాజెక్టులు ప్రకటించారు. వీటిలో పుణెలో ఒకటి ఇప్పటికే పూర్తయింది. ట్రిబెకా డెవలపర్స్ 10 వ వార్షికోత్సవం సందర్భంగా జూనియర్ ట్రంప్ భారత్ వస్తున్నారని ట్రిబెకా డెవలపర్స్ ఒక ప్రకటనలో తెలిపింది.

### చరిత్రలో నేటినిజం



[illegible]

(డిసెంబర్ 7 ఎల్లారీశ్వరి పుట్టిన రోజు..)

-రాధశ్రీ

సెల్:9494481210

# వ్యర్థాల నియంత్రణలో అలసత్వం - రేపటి తరానికే శాపం

అశాస్త్రీయ పట్టణీకరణ, ఆర్థిక వృద్ధి, జీవనశైలిలో వచ్చిన మార్పులతో పేపర్, ప్లాస్టిక్, అకర్బన వ్యర్థాల పరిమాణం దినదినం పెరుగుతూ భారత ప్రజారోగ్యాన్ని సవాలు చేస్తున్నాయి. వ్యర్థాలను ప్రాసెస్/శుద్ధి/ట్రీట్‌మెంట్ చేయని యెడల దేశ ప్రజలు తీవ్ర జబ్బులతో సంసారాలు చేస్తూ కుటుంబాలను విచ్ఛిన్నం చేసుకునే దుస్థితి ఏర్పడుతున్నది. ప్రతి ఏట దేశవ్యాప్తంగా 62 మిలియన్ టన్నుల వ్యర్థాలు వెలువడుతున్నాయని, వీటిలో 43 మిలియన్ టన్నులు (70 శాతం) సేకరిస్తున్నట్లు, 12 మిలియన్ టన్నులు ట్రీట్‌మెంట్ చేయబడుతున్నట్లు, 31 టన్నులు పల్లపు నెలలకు (లాండ్‌ఫిల్స్) చేరుతున్నట్లు తెలుస్తున్నది. మారుతున్న జీవన విధానాలను బట్టి 2030 నాటికి 165 టన్నుల వ్యర్థాలు వెలువడవచ్చని అంచనా వేస్తున్నారు. నగరాల పరిసర ప్రాంతాలు వ్యర్థాల గుట్టలుగా పేరుకు పోవడం, నిప్పంటించడంతో ప్రమాదకరమైన పొగలు కమ్మడం చూస్తున్నాం. దేశవ్యాప్తంగా వ్యర్థాలు ఆక్రమించిన భూభాగం దాదాపు 10,000 హెక్టార్లు ఉండవచ్చని అంచనా వేశారు. ప్రధాన వ్యర్థాలలో ఘన వ్యర్థాలు, ఈ-వ్యర్థాలు, ద్రవ వ్యర్థాలు, ప్లాస్టిక్ వ్యర్థాలు, లోహ వ్యర్థాలు, న్యూక్లియర్ వ్యర్థాలు మొదలగునవి వస్తాయి. వ్యర్థాలలో జీవవిచ్ఛిన్నం కాగలిగే తడి చెత్త, జీవవిచ్ఛిన్నం కాలేని పొడి చెత్త ఉంటాయి. పట్టణ స్థానిక సంస్థలు వ్యర్థాలను తొలగిస్తూ ట్రీట్‌మెంట్ చేయడంలో విఫలం కావడంతో నగరవాసులు మురికి కూపాల్లో, అపరిశుభ్ర వాతావరణంలో జీవితాలను గడుపుతున్నారు. గృహ సంబంధ వ్యర్థాలను వేరుచేయడంలో విఫలం కావడంతో నగర చుట్టుపక్కల ఉన్న గ్రామీణ ప్రాంతాలు డంప్ యార్డులుగా మారడంతో పట్టణ-గ్రామీణ ప్రాంతాల మధ్య సంక్షోభాన్ని చూస్తున్నాం.

'ఎన్వీస్టాట్స్ ఇండియా-2022' నివేదిక ప్రధాన అంశాలు:

మానవ నాగరికత పెరిగిన కొద్ది సౌకర్యాలు అధికం అవుతూ జీవనశైలిలో స్పష్టమైన మార్పులు చోటు చేసుకుంటున్నాయి. వ్యర్థాలలో ప్రధానంగా మునిసిపల్ ఘన వ్యర్థాలు (మునిసిపల్ సాలిడ్ వేస్ట్, యంయస్‌డబ్ల్యూ), బయో-మెడికల్ వ్యర్థాలు(బియండబ్ల్యూ), ప్రమాదకర వ్యర్థాలు (హజార్డస్ వేస్ట్), భవన నిర్మాణ - భవన కూల్చివేతల వ్యర్థాలు, ఈ-వ్యర్థాలు, ప్లాస్టిక్ వ్యర్థాలు లాంటివి వస్తాయి. ఇటీవల భారత ప్రభుత్వం విడుదల చేసిన "ఎన్వీస్టాట్స్ ఇండియా-2022" నివేదిక మన దేశ వ్యర్థాల వివరాలతో పాటు వాటిని శుద్ధి చేసే ప్రయత్నాలను వివరిస్తున్నది.

మునిసిపల్ వ్యర్థాల ప్రాసెసింగ్/రీసైక్లింగ్:

ఇండియా మె?త్తంలో 68 శాతం మునిసిపల్ వ్యర్థాలు మాత్రమే ప్రాసెసింగ్/ట్రీట్‌మెంట్/శుద్ధి చేయబడుతున్నాయనే వాస్తవాలను వెల్లడించింది. మునిసిపల్ వ్యర్థాలను శుద్ధి చేయడంలో 98 శాతంతో హిమాచల్ ప్రథమ స్థానంలో ఉండగా, పశ్చిమ బెంగాల్ 9 శాతంతో చివరన ఉండడం గమనించారు. మునిసిపల్ వ్యర్థాలను ప్రాసెసింగ్ చేయడంలో 78 శాతంతో తెలంగాణ, 64 శాతంతో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలు మధ్యస్థ స్థితిలో ఉన్నాయి. 2018-19 సంవత్సరంలో ప్రతి 1000 మంది జనాభాకు 2.5 టన్నుల వ్యర్థాలు ఏర్పడినట్లు తెలుస్తున్నది.

బయో-మెడికల్ వ్యర్థాలు:

బయో-మెడికల్ వ్యర్థాలను ట్రీట్‌మెంట్/ప్రాసెసింగ్/శుద్ధి చేయడంలో భారత్ 87 శాతం సఫలం కాగా, తెలుగు రాష్ట్రాలతో పాటు అధిక రాష్ట్రాలు 100 శాతం సాధించడం శుభ పరిణామని చెప్పుకోవాలి. వీటిలో 29 శాతంతో బీహార్, చత్తీస్‌ఘడ్ రాష్ట్రాలు వెనుకబడి ఉన్నాయి. 2018 వివరాల ప్రకారం ప్రతి రోజు దేశవ్యాప్తంగా 614 టన్నుల బయో-మెడికల్ వ్యర్థాలు ఏర్పడుతున్నట్లు తేలింది.

ప్రమాదకర వ్యర్థాలు:

హజార్డస్ వ్యర్థాలను ప్రాసెసింగ్ లేదా శుద్ధి చేయడంలో ఇండియా 45 శాతం సఫలం కాగా, తెలంగాణలో 52 శాతం, ఆంధ్రప్రదేశ్‌లో 76 శాతం సాఫల్యత సాధించడం గమనించారు. వీటిని శుద్ధి చేయడంలో 13 రాష్ట్రాలు 50 శాతం కూడా రీసైక్లింగ్/వినియోగించడంలో విఫలం అయ్యాయని, 22 రాష్ట్రాలు 75 శాతం కన్న తక్కువ రీసైక్లింగ్ చేస్తున్నట్లు తెలుస్తున్నది. ఈ వర్గపు వ్యర్థాలను శుద్ధి చేసే జాబితాలో జీరో శాతంతో సిక్కిమ్, 2 శాతంతో మేఘాలయా చివరన ఉన్నాయి. ప్రతి 1000 మంది జనాభాకు 8.09 టన్నుల ప్రమాదకర వ్యర్థాల ఏర్పడుతున్నట్లు అవగతం అవుతున్నది.

వ్యర్థాల బెడద తగ్గడానికి పౌర సమాజం, స్థానిక సంస్థలు, పరిశ్రమలు, కంపెనీలు తమ తమ విధులను నిర్వహించాలి. యంపీ ప్రభుత్వం చొరవతో పట్టణ స్థానిక సంస్థలు వ్యర్థాలను పౌరుల సహకారంతో వేరు వేరుగా సేకరించడం, ప్లాస్టిక్ వ్యర్థాలను రీసైక్లింగ్ చేయగల యూనిట్లకు అమ్మడం జరుగుతూ మంచి ఫలితాలను ఇస్తున్నది. వ్యర్థాలను తగ్గించడంతో పాటు వ్యర్థాలను వేరు చేస్తూ సేకరించడం, రీసైక్లింగ్ లేదా ట్రీట్‌మెంట్ చేయడం నిత్య కృత్యం కావాలి. వ్యర్థాలను రీసైక్లింగ్, రీయూజ్, ప్రాసెసింగ్ చేయడానికి ప్రయత్నించాలి. ఉత్పత్తిదారుడే వ్యర్థాలకు విరుగుడు మంత్రం చూపాలి. పరిసరాల పరిశుభ్రత మనందరి నినాదం కావాలి. వ్యర్థాలపై యుద్ధం ప్రకటించాలి. రసాయన ఎరువులు, శిలాజ ఇంధనాలు, ప్లాస్టిక్ వాడకాన్ని కనిష్టం చేయాలి. రేపటి తరానికి ఆస్తితో పాటు ఆరోగ్యకర పరిసరాలను, పర్యావరణాన్ని బహుమతిగా అందించాలి.



- డా।। బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

# జి20కి అధ్యక్ష బాధ్యతలను భారతదేశం స్వీకరించిన నేపథ్యంలో అఖిలపక్ష సమావేశం

న్యూఢిల్లీ, డిసెంబర్ 6: జి20 కి భారతదేశం అధ్యక్షత వహించడం తో ముడిపడ్డ పార్శ్వాల పైన చర్చించడం కోసమని డిసెంబర్ 5వ తేదీ న అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయడమైంది. ఈ సమావేశాని కి ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షత వహించారు. ఈ సమావేశం లో భారతదేశం నలు మూలల కు చెందిన రాజకీయ నాయకులు ఉత్సాహం గా పాలుపంచుకున్నారు.

జి20 కి భారతదేశం అధ్యక్షత వహించడం యావత్తు దేశ ప్రజల కు సంబంధించిన అంశం; అంతేకాకుండా భారతదేశం యొక్క బలాల ను ప్రపంచవ్యాప్తం గా చాటిచెప్పడానికి అందివచ్చిన ఒక విశిష్టమైన అవకాశం కూడా ను అని ప్రధాన మంత్రి అన్నారు. ప్రస్తుతం భారతదేశం అంటే ప్రపంచం అంతటా ఎక్కడలేని ఆసక్తి మరియు ఆకర్షణ నెలకొన్నాయి. ఈ పరిణామాల వల్ల జి20 కి అధ్యక్షత వహించే విషయం లో భారతదేశాని కి ఉన్న శక్తి సామర్థ్యాలు మరింత గా ప్రబలం గా మారుతున్నాయి అని కూడా ఆయన అన్నారు.

ఒక జట్టు వలె కలిసికట్టు గా పని చేయడాని కి ప్రాధాన్యాన్ని కట్టబెట్టాలని ప్రధాన మంత్రి స్పష్టం చేస్తూ, జి20 ఆధ్వర్యం లో జరిగే వేరు వేరు కార్యక్రమాల నిర్వహణ లో నేత లు అందరు వారి వారి సహకారాన్ని అందించాలి అంటూ విజ్ఞప్తి ని చేశారు. జి20 అధ్యక్ష బాధ్యత భారతదేశం లో సాంప్రదాయిక మహానగరాల లోని ప్రాంతాల ను కళ్ళ కు కట్టడం లో సాయపడగలదని, తద్వారా మన దేశం లో ప్రతి ప్రాంతం యొక్క అద్వితీయత వెల్లడికాగలదని ఆయన... పెల్లుబుకుతుంది కూడాను అని ఆయన అన్నారు.జి20 కి భారతదేశం అధ్యక్షత వహించే కాలం లో పెద్ద సంఖ్య లో సందర్శకులు భారతదేశాని కి తరలి వచ్చేందుకు గల ఆస్కారాన్ని ప్రధాన మంత్రి ప్రముఖం గా ప్రస్తావిస్తూ, జి20 సమావేశాల ను ఏర్పాటు చేసే ప్రాంతాల లో పర్యటన రంగాన్ని ప్రోత్సహించేందుకు మరియు స్థానిక ఆర్థిక వ్యవస్థ లను వృద్ధి చెందింపచేసేందుకు ఉన్న అవకాశాల ను గురించి పేర్కొన్నారు.

ప్రధాన మంత్రి ప్రసంగించడాని కంటే ముందు గా, వివిధ రాజకీయ నాయకులు జి20 కి భారతదేశం అధ్యక్షత వహించడం అనే అంశం పై వారి వారి విలువైన సూచనల ను వెల్లడించారు. ఆ రాజకీయ నేతల లో శ్రీ జె.పి. నడ్డా, శ్రీ మల్లికార్జున్ ఖర్గే, మమత బనర్జీ గారు, శ్రీ నవీన్ పట్నాయక్, శ్రీ అరవింద్ కేజ్ రీవాల్, శ్రీ వై. ఎస్. జగన్ మోహన్ రెడ్డి, శ్రీ సీతారాం ఏచూరి, శ్రీ చంద్రబాబు నాయుడు, శ్రీ ఎమ్.కె. స్టాలిన్, శ్రీ ఎడాప్పడి కె. పళనిస్వామి, శ్రీ పశుపతినాథ్ పారస్, శ్రీ ఏక్ నాథ్ శిందే మరియు శ్రీ కె.ఎమ్. కాదర్ మొహీదీన్ లు ఉన్నారు.

సమావేశం సాగిన క్రమం లో, హోం మంత్రి మరియు ఆర్థిక మంత్రి క్లుప్తం గా మాట్లాడారు. జి20 పట్ల భారతదేశం యొక్క ప్రాధాన్యాల ను గురించి న ఒక సమగ్ర నివేదిక ను కూడా ఈ సందర్భం లో ఆవిష్కరించడం జరిగింది.

సమావేశం లో పాలుపంచుకొన్న వారి లో మంత్రులు శ్రీ రాజ్ నాథ్ సింహ్, శ్రీ అమిత్ శాహ్, శ్రీమతి నిర్మలా సీతారమణ్ , డాక్టర్ శ్రీ ఎస్. జయ్ శంకర్ , శ్రీ పీయూష్ గోయల్, శ్రీ ప్రహ్లాద్ జోశి, శ్రీ భూపేందర్ యాదవ్ మరియు పూర్వ ప్రధాని శ్రీ హెచ్.డి. దేవె గౌడ లు ఉన్నారు.

# వెంకటగిరి కాదు ఆత్మకూరు నుంచి పోటీ చేస్తా: ఆనం

అమరావతి డిసెంబర్ 6(ఎక్స్ ప్రెస్ న్యూస్ ):నియోజకవర్గం నుంచి మారిపోయి ఆత్మకూరు నుంచి 2024 ఎన్నికల్లో పోటీ చేస్తారు అని మీడియాలో పెద్ద ఎత్తున ప్రచారం అవుతున్న నేపథ్యంలో పెద్దాయన ఒక క్లారిటీ అయితేవైసీపీలో నెల్లూరు రాజకీయ నేత కలకలం ఎపుడూ రేపుతూనే ఉంటారు. ఆయన మాట్లాడరు కానీ ప్రచారం అయితే చాలానే జరుగుతూ ఉంటుంది. కాంగ్రెస్ టీడీపీ రాజకీయాలలో పనిచేసిన ఆనం వైసీపీలో ప్రస్తుతం ఉన్నారు. ఆయన వెంకటగిరి నియోజకవర్గం నుంచి 2019 ఎన్నికల్లో గెలిచారు. మంత్రి పదవి గ్యారంటీ అనుకుంటే జగన్ షాకిచ్చారు. నాటి నుంచి ఆయన అన్యమనస్కంగానే పార్టీలో ఉంటున్నారు అన్నది ప్రచారం లో ఉన్న విషయం.ఎప్పటికపుడు ఆనం టీడీపీలో చేరిపోతారు అని వార్తలను మెయిన్ స్ట్రీమ్ మీడియాతో పాటు సోషల్ మీడియా కూడా వండి వార్చేస్తోంది. ఈ నేపథ్యంలో ఆనం వారు లేటెస్ట్ గా మీడియాకు ఒక క్లారిటీ ఇచ్చేశారు. తాను అయిదేళ్ళ పాటు ప్రజలు ఎన్నుకున్న వైసీపీ ఎమ్మెల్యేని అని ఆయన చెప్పడం విశేషం. తన మీద మీడియాలో వస్తున్న వార్తలు అన్నీ వేరే విధమైన ఆలోచనలు చేసే వారి పనే అన్నట్లుగా మాట్లాడారు.

తాను వెంకటగిరి నియోజకవర్గం అభివృద్ధి కోసం ఎమ్మెల్యేగా చివరి రోజు వరకూ పనిచేస్తాను అని చెప్పారు. ఇక వచ్చే ఎన్నికల్లో తాను ఎక్కడ నుంచి పోటీ చేయాలి అన్నది జగన్ నిర్ణయిస్తారని ఆయన చెప్పడం విశేషం. తన నాయకత్వంలో వెంకటగిరిలో వైసీపీ పార్టీ పనిచేస్తోందని ఆయన బల్లగుద్ది మరీ చెప్పారు. తనకు వేరే ఆలోచనలు లేవని అలా ఉన్న నాడు ముందుగా కాగితం మీద రాసి ఆ తరువాత తానే దాన్ని చెబుతాను అని ఆనం చెప్పడమూ గమనార్హం.అంటే తనకు వేరే ఆలోచనలు లేవు అని ఖండించి ఊరుకోకుండా ఉంటే చెబుతాను అని ఒక సంకేతం ఆనం ఇచ్చారా అన్న చర్చ అయితే సాగుతోంది. ఇక ఆనం వెంకటగిరి నియోజకవర్గం నుంచి మారిపోయి ఆత్మకూరు నుంచి 2024 ఎన్నికల్లో పోటీ చేస్తారు అని మీడియాలో పెద్ద ఎత్తున ప్రచారం అవుతున్న నేపథ్యంలో పెద్దాయన ఒక క్లారిటీ అయితే ఇచ్చారు. అయితే ఆ క్లారిటీ ఏడాదిన్నరలో జరగబోయే ఎన్నికల వరకూ మాత్రమే.

ఆయన చెప్పినట్లుగా అంతవరకూ తాను వైసీపీ ఎమ్మెల్యేను అన్నారు. ఇక ఎక్కడ నుంచి పోటీ చేయించాలో జగన్ ఇష్టమన్నారు. అలా బంతిని జగన్ కోర్టులో ఆనం వేసి ప్రస్తుతానికి ఈ ప్రచారానికి బ్రేకులు వేశారు. అదే టైం లో ఊహాగానాలకు అవకాశాలూ ఇచ్చారు. ఏది ఏమైనా నెల్లూరు పెద్దాయన కదా. ఆయన రాజకీయ అనుభవం ముందు ఏ ప్రచారం అయినా డొల్లగా కొట్టుకుపోవడమే కదా జరిగేది. సో ఇపుడు అంతా ఆలోచించేది 2024 ఎన్నికల ముందు ఆనం ఏ పార్టీలో చేరుతారు అని. ప్రస్తుతానికి మాత్రం ఆనం వైసీపీయే అని ఆయన చెప్పేశారు కాబట్టి మీడియా వేరే రకంగా ప్రచారం మొదలెట్టాలన్న మాట.

# మాజీ ఎంపీటీసీ జినుకల సంజీవ రావు కుటుంబాన్ని పరామర్శించి ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పించిన సీతక్క

మెదక్, డిసెంబర్ 6 నేటినిజం (ప్రతినిధి):ఈ రోజు ములుగు పట్టణ కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు మాజీ ఎంపీటీసీ జినుకల సంజీవ రావు ఇటీవలే అనారోగ్యం తో మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఆయన చిత్ర పటం వద్ద నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి ములుగు ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క గారు

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నల్లెల కుమారస్వామి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎండీ చాంద్ పాషా,ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు మామిడి శెట్టి కోటి,మాజీ సర్పంచ్ రహిముద్దిన్,శంకర్ మేస్త్రి, మేడం రమణ కర్,తదితరులు పాల్గొన్నారు

# సంగారెడ్డి జిల్లాను వణికించిన భూకంపం

సంగారెడ్డి డిసెంబర్ 6 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );సంగారెడ్డి జిల్లాను భూకంపం వణించింది. కోహీర్ మండలం బిలాల్‌పూర్‌లో ప్రకంపనలు రాగా.. ఒక్కసారిగా జనం ఉలిక్కిపడ్డారు. భయాందోళనకు గురై ఇండ్ల నుంచి బయటకు పరుగులు పెట్టారు. అయితే ఎలాంటి ఆస్తి, ప్రాణ నష్టం జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. మంగళవారం వేకువ జామున 3.20 గంటల సమయంలో రిక్టర్ స్కేల్‌పై 3.6 తీవ్రతతో ప్రకంపనలు వచ్చాయని నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ తెలిపింది. నల్గొండకు 117 కిలోమీటర్ల దూరంలో, భూమికి ఐదు కిలోమీటర్ల లోతులో భూకంపం కేంద్రం గుర్తించినట్లు పేర్కొంది. ఇంతకు ముందు గత జనవరిలోనూ కోహీర్ మండలంలో పలుచోట్ల భూకంపం కనిపించింది.



# అంతరిక్ష రంగంలో భారత్‌ను కీలకమైన అంతర్జాతీయ శక్తిగా అభివర్ణించిన కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్

న్యూఢిల్లీ, డిసెంబర్ 6: 'అబుదాబీ స్పేస్ డిబేట్" కు భారత ప్రతినిధి బృందానికి నాయకత్వం వహించిన డాక్టర్ జితేంద్ర సింగ్ : ప్రారంభ కార్యక్రమంలో ఇజ్రాయిల్ అధ్యక్షుడు ఐజాక్ హెర్జోగ్ తో ఆలోచనలను పంచుకున్న డాక్టర్ జితేంద్ర సింగ్

భారతీయ అంతరిక్ష పరిశ్రమ విశ్వసనీయత , ఆర్థిక వ్యవస్థ అనే రెండు విషయాల పరంగా నేడు ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందింది: డాక్టర్ జితేంద్ర సింగ్‌విదేశీ ప్రభుత్వ , ప్రైవేట్ రంగ సంస్థల ప్రవేశాన్ని సులభతరం చేయడానికి అంతరిక్ష రంగంలో అంకుర సంస్థల అభివృద్ధిని కూడా భారతదేశం ఆసక్తిగా ప్రోత్సహిస్తోంది: డాక్టర్ జితేంద్ర సింగ్‌అంతరిక్ష రంగంలో భారతదేశం కీలక అంతర్జాతీయ శక్తి గా ఉందని, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యుఎఇ) తో అంతరిక్ష సహకారాన్ని కొత్త శిఖరాలకు తీసుకెళ్లడానికి భారతదేశం ఆసక్తిగా ఉందని కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ సహాయ మంత్రి (స్వతంత్ర హోదా) ఎర్త్ సైన్సెస్ సహాయ మంత్రి (స్వతంత్ర హోదా) పీఎంఓ పర్సనల్, పబ్లిక్ గ్రీవియెన్స్, పెన్షన్స్, అటామిక్ ఎనర్జీ, స్పేస్ శాఖ సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ ఉద్ఘాటించారు

యుఎఇ శిఖరాగ్ర సదస్సు 'అబుదాబి స్పేస్ డిబేట్" ప్రారంభ కార్యక్రమంలో డాక్టర్ జితేంద్ర సింగ్ మాట్లాడుతూ, ప్రారంభ వేడుకకు హాజరైన యుఎఇ అధ్యక్షుడు షేక్ మొహమ్మద్ బిన్ జాయెద్ కు అభివాదం తెలిపారు. ప్రధాని మోదీ తరపున ఆయనకు, యుఎఇ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యుఎఇ) లో "అబుదాబి స్పేస్ డిబేట్" రెండు రోజుల అంతర్జాతీయ సమావేశంలో పాల్గొంటున్న భారత ప్రతినిధి బృందానికి డాక్టర్ జితేంద్ర సింగ్ నాయకత్వం వహిస్తున్నారు. యు ఎ ఇ అధ్యక్షుడు షేక్ మొహమ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్ తో పాటు, ఇజ్రాయిల్ అధ్యక్షుడు ఇజాక్ హెర్జోగ్, పలు దేశాల దౌత్యవేత్తలు ఈ ప్రారంభోత్సవానికి హాజరయ్యారు.

యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ఆవిర్భవించి 51 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా భారత ప్రజల తరపున డాక్టర్ జితేంద్ర సింగ్ యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. అనేక బంగారు మైలురాళ్లతో తన అంతరిక్ష ప్రయాణ సిల్వర్ జూబ్లీని పూర్తి చేసుకోవడం ఈ ఏడాది యు ఎ యి సాధించిన మరో ప్రశంసనీయ ప్రగతి అనిడాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు.

భారతదేశం , యుఎఇ నాయకుల ప్రాధాన్యతా రంగాలలో అంతరిక్ష రంగం అభివృద్ధి ఒకటి అని డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు, భారతదేశం తన అంతరిక్ష ప్రయాణాన్ని ఏడు దశాబ్దాల క్రితం ప్రారంభించి నేడు ప్రముఖ అంతరిక్ష శక్తిగా గుర్తించబడిందనిఆయనఅన్నారు. దేశ శాస్త్రజ్ఞుల అంకితభావం, కఠోర కృషి ద్వారా స్వదేశీ అభివృద్ధిపై దృష్టి సారించడం భారత ప్రయాణంలో ప్రధానాంశం అని ఆయన అన్నారు.

భారతదేశంలో దేశీయంగా అభివృద్ధి చెందిన అంతరిక్ష రంగం, వేగంగా అభివృద్ధి చెందుతున్న యుఎఇ అంతరిక్ష రంగం చాలా పరిపూరకరమైనవి అని డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు. అంతరిక్షం మన ఉమ్మడి మానవాళికి సేవ చేసే రంగంగా ఉండేలా చూడాలంటే, అంతరిక్షం గురించి చర్చించడానికి భాగస్వాములం దరినీ ఒకచోట చేర్చడం చాలా ముఖ్యం, ఈ విషయంలో, ఈ వేదిక అంతరిక్ష రంగం భవిష్యత్తును రూపొందించే సామర్థ్యాన్ని కలిగి ఉందని అన్నారు."భారతీయ అంతరిక్ష పరిశ్రమ నేడు విశ్వసనీయత , ఆర్థిక వ్యవస్థ అనే రెండు అంశాల పరంగా ప్రఖ్యాతి గాంచింది.

ప్రపంచంలో తన ఫ్లాగ్ షిప్ పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్ (పిఎస్ఎల్వి ) కు అత్యధిక విజయ నిష్పత్తిని కలిగి ఉన్నందుకు భారతదేశం గర్వపడుతోంది.

కొద్ది వారాల క్రితం, భారతదేశ పిఎస్ఎల్వి అభివృద్ధి చెందిన , అభివృద్ధి చెందుతున్న దేశాల నుండి సహా 36 ఉపగ్రహాలను ప్రయోగించింది" అనిడాక్టర్ జితేంద్ర సింగ్ తెలిపారు.భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) ఇప్పటివరకు 100 కి పైగా ఉపగ్రహాలను ప్రయోగించిందని, జిశాట్, భూ పరిశీలన ఉపగ్రహాలు , అంతరిక్ష ఆధారిత ఉపగ్రహ నావిగేషన్ వ్యవస్థల కోసం అపారమైన అంతర్గత ఉపగ్రహ నిర్మాణ సామర్థ్యాలను కలిగి ఉందని డాక్టర్ జితేంద్ర సింగ్ తెలిపారు. భారత దేశంతన సొంత జీపీఎస్ ను కూడా అభివృద్ధి చేసిందని, దీన్నే భారత ప్రాంతీయ నావిగేషన్ శాటిలైట్ సిస్టమ్ లేదా ఐఆర్ ఎన్ ఎస్ ఎస్ అని పిలుస్తామని ఆయన సగర్వంగా పేర్కొన్నారు. 2013 లో భారతదేశ మార్స్ ఆర్బిటర్ మిషన్ ను విజయవంతంగా ప్రారంభించడంతో పాటు, చంద్రయాన్ 1, చంద్రయాన్ 2 పేరుతో చంద్రుడిపైకి తన మిషన్ ను పంపడానికి భారతదేశం రెండుసార్లు ప్రయత్నించింది. చంద్రుడిపైకి మూడో ఉపగ్రహ మిషన్ చంద్రయాన్-3ను వచ్చే ఏడాది ప్రయోగించనున్నట్లు వివరించారు.

భారతదేశ ఇతర ప్రధాన అంతరిక్ష కార్యక్రమాలలో హ్యూమన్ స్పేస్ ఫ్లైట్ సెంటర్ లేదా మనం పిలుస్తున్న గగన్ యాన్ ప్రాజెక్ట్ అని , దీని కింద మనం 2024 లో మొదటి సిబ్బంది విమానాన్ని అంతరిక్షంలోకి పంపాలనియోచిస్తున్నామని చెప్పారు.

డాక్టర్ జితేంద్ర సింగ్ మాట్లాడుతూ, వసుదైక కుటుంబం అనే భారతీయ సిద్ధాంతం తత్వశాస్త్రం వెలుగులో - ప్రపంచం ఒకే కుటుంబం, అంతరిక్ష అభివృద్ధి ఫలాలను అన్ని దేశాలకు పంచాలని, అంతరిక్ష రంగంలో ప్రభుత్వాలు , ప్రైవేట్ సంస్థల మధ్య సన్నిహిత సహకారాన్ని తీసుకురావాలని భారతదేశం కోరుకుంటోందని చెప్పారు.

ఈ ఆలోచనతో, భారతదేశం ఇటీవల మైలురాయి సంస్కరణలను తీసుకువచ్చిందని, ఇది మన పరిశోధన సామర్థ్యాన్ని ఉత్తమంగా ఉపయోగించుకోవడానికి ,ప్రైవేట్ రంగం భాగస్వామ్యాన్ని ఉత్తమంగా ఉపయోగించుకోవడానికి విధాన చొరవలకు దారితీసిందని ఆయన అన్నారు.

విదేశీ ప్రభుత్వ, ప్రైవేటు రంగ సంస్థల ప్రవేశాన్ని సులభతరం చేయడానికి అంతరిక్ష రంగంలో అంకుర సంస్థల అభివృద్ధిని కూడా భారతదేశం ఆసక్తిగా ప్రోత్సహిస్తోందని మంత్రి చెప్పారు. ఈ విషయంలో, భారత అంతరిక్ష ప్రమోషన్ అండ్ ఆథరైజేషన్ సెంటర్ -ఐఎన్-స్పేస్ అనే ప్రత్యేక సంస్థను భారతదేశం ఏర్పాటు చేసిందని, ఇది అంతరిక్ష రంగంలో మన నూతన ప్రైవేట్ సంస్థలను నడిపించే లక్ష్యంతో పని చేస్తుందని ఆయన తెలిపారు.

శ్ షేక్ మొహమ్మద్ బిన్ జాయెద్ చేపట్టిన అనేక మార్గదర్శక కార్యక్రమాలలో అబుదాబి స్పేస్ డిబేట్ ఒకటని, ఇది అంతరిక్ష రంగం పట్ల ఆయన నిబద్ధత, దార్శనికతను ప్రతిబింబిస్తుందని డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు. యుఎఇ మార్స్ కక్ష్యకు అంతరిక్ష మిషన్ పంపడంతో ఈ విజన్ ఇప్పటికే సాకారం అయ్యిందని, తద్వారా అంతరిక్ష రంగంలో తన పరాక్రమాన్ని ప్రదర్శించే అరవ దేశంగా అవతరించిందని, అంతేకాకుండా యుఎఇ తన మొదటి ప్రయత్నంలోనే మార్స్ ఆర్బిటర్ ను విజయవంతంగా ప్రయోగించిన భారతదేశం కాకుండా రెండవ దేశంగా అవతరించిందని ఆయన అన్నారు.

ఆరు నెలల పాటు నలుగురు వ్యోమగాములను అంతరిక్షంలోకి పంపడం ద్వారా వచ్చే ఏడాది రెండవ మానవ అంతరిక్ష యాత్రను ప్లాన్ చేసినందుకు యుఎఇని మంత్రి అభినందించారు.సమీప భవిష్యత్తులో యుఎఇ మూన్ మిషన్ -రషీద్ రోవర్ ప్రయోగం ,అంతరిక్ష నిధిని సృష్టించడం అంతరిక్ష రంగంలో రాణించడానికి యుఎఇ నిబద్ధత ,సంకల్పాన్ని ప్రతిబింబించే మైలురాళ్ళు అని అన్నారు.యుఎఇతో భారతదేశ క్రియాశీల అంతరిక్ష భాగస్వామ్యం 2017 నాటిదని, పర్యావరణ అంతరిక్ష డేటాను సేకరించడానికి ఉద్దేశించిన యుఎఇ మొదటి నానో శాటిలైట్ - 'నయీఫ్ -1' ను పిఎస్ఎల్వి ప్రయోగించిందని ఆయన గుర్తు చేశారు.అంతరిక్ష వ్యాపారం , సాంకేతిక పరిజ్ఞానాన్ని సాధికారపరచడంలో ప్రభుత్వాల పాత్రను నిర్మించడానికి అబుదాబి స్పేస్ డిబేట్ ఉద్దేశాన్ని డాక్టర్ జితేంద్ర సింగ్ ప్రశంసించారు.వాతావరణ సమస్యలను పరిష్కరించడానికి అంతరిక్ష రంగం పాత్ర, పర్యావరణ కట్టుబాట్లకు జవాబుదారీతనం తీసుకురావడం,రాజకీయ ప్రక్రియకు అంతరిక్షం నుండి, అంతరిక్షానికి బెదిరింపులు ఇంకా అంతరిక్ష ఆవిష్కరణలు చేయగల ప్రైవేటు రంగం, వ్యక్తుల ఉనికిని పెంచడం పై సదస్సు చర్చిస్తుంది. ఇవి మన కాలానికి చాలా సందర్భోచితమైనవి . దృష్టి పెట్టవలసిన అంశాలు. గతంలో అంతరిక్ష రంగంలో ఇలాంటి ఇతర సమావేశాల కు ఈ చొరవ భిన్నమైనది.

రాబోయే సంవత్సరాల్లో అబుదాబి స్పేస్ డిబేట్ మరింత ఉన్నత స్థాయికి చేరుకుంటుందని, అంతరిక్ష సంబంధిత విషయాలలో చర్చలకు ఒక ప్రముఖ వేదికగా మారుతుందని, భారతదేశం-యుఎఇ అంతరిక్ష సహకారాన్ని పూర్తిగా భిన్నమైన ,మరింత ఉన్నత ప్రాదేశిక కక్ష్యలోకి తీసుకువెళుతుందని డాక్టర్ జితేంద్ర సింగ్ విశ్వాసం వ్యక్తం చేశారు. డిసెంబర్ 1 న భారతదేశం జి -20 అధ్యక్ష పదవిని చేపట్టినందున భారత్ అధ్యక్ష హయాంలో జరిగే జి -20 శిఖరాగ్ర సమావేశం , జి -20 సమావేశాలకు హాజరు కావాలని డాక్టర్ జితేంద్ర సింగ్ యుఎఇని ఆహ్వానించారు.

# ఎయిమ్స్ సర్వర్‌పై సైబర్ దాడిలో తెరపైకి చైనా పాత్ర..!

**-మెయిల్స్, ఐపీ అడ్రస్ హాంకాంగ్‌విగా గుర్తింపు..!**

న్యూఢిల్లీ డిసెంబర్ 6 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: ఢిల్లీలోని ఎయిమ్స్‌కు చెందిన సర్వర్లపై సైబర్ దాడి జరిగిన విషయం తెలిసిందే. హాంకాంగ్‌లోని రెండు ఈ మెయిల్ ఐడీల నుంచి ఈ సైబర్ దాడి జరిగినట్లు గుర్తించారు. ఈ రెండు మెయిల్స్‌కు సంబంధించి ఐపీ అడ్రస్‌లను గుర్తించగా.. ఇందులో చైనా పాత్ర తెరపైకి వస్తున్నది. ఢిల్లీ పోలీసుల ప్రత్యేక విభాగం ఇంటెలిజెన్స్ ఫ్యూజన్ స్ట్రాటజిక్ ఆపరేషన్స్ (ఎఈూా) దర్యాప్తులో ఈ విషయం వెల్లడైంది. ఢిల్లీ పోలీసులు ఇందు కోసం గుజరాత్ సైన్స్ యూనివర్సిటీ సహకారం తీసుకుంటున్నారు. కేసుకు సంబంధించిన సమాచారం అందిన వెంటనే ఐఎఫ్ఎస్ఓ బృందం సూరత్‌తో పాటు ముంబయికి బయలుదేరాయి.అయితే, సైబర్ దాడికి పాల్పడిన వ్యక్తులు ఇంకా డబ్బు డిమాండ్ చేయలేదని స్పెషల్ సెల్ సీనియర్ అధికారులు పేర్కొంటుండగా.. రూ.200కోట్ల వరకు డిమాండ్ చేశారనే ప్రచారం జరుగుతున్నది. దేశంలోనే ప్రతిష్టాత్మకమైన వైద్య సంస్థ ఎయిమ్స్‌పై గత నెల 23న సైబర్ దాడి జరిగిన విషయం విధితమే. ఢిల్లీ పోలీసులు, భద్రతా సంస్థలకు మొదట సాంకేతిక సమస్యలుగా భావించారు. ఆ తర్వాత ఎయిమ్స్ సర్వర్స్ యాంటీవైరస్ లైసెన్స్ గడువు ముగిసిపోయింది. ఎయిమ్స్‌లోని నాలుగు సర్వర్లు, రెండు అప్లికేషన్ సర్వర్లు, ఒకటి డేటాబేస్, మరొకటి బ్యాకప్ సర్వర్ సైబర్ దాడికి గురయ్యాయి. కేసు నమోదు చేసి అనంతరం స్పెషల్ సెల్ దర్యాప్తు ప్రారంభించింది. రెండు మెయిల్ ఐడీల నుంచి సర్వర్లపై సైబర్ దాడి జరిగిందని దర్యాప్తులో తేలింది.విచారణలో వీటి మూలాలను చైనాలో ఉన్నట్లు గుర్తించారు. 146.196.54.222 ఐపీకి సంబంధించిన అడ్రస్‌ను హాంకాంగ్‌కు చెందిన గ్లోబల్ నెట్‌వర్క్‌దిగా గుర్తించామని, ఇందులో చైనా పాత్ర ఉండవచ్చని ఢిల్లీ పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ విషయాన్ని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ దృష్టికి తీసుకెళ్లనున్నట్లు పేర్కొన్నారు. మరో వైపు స్పెషల్ సెల్ ఎయిమ్స్ సర్వర్ ఇమేజింగ్‌ను గాంధీనగర్‌లోని గుజరాత్ సైన్స్ యూనివర్సిటీకి పంపింది. సర్వర్ ఇమేజింగ్ పరిశీలించిన తర్వాత పరిస్థితి తెలుస్తుందని స్పెషల్ సెల్ అధికారులు తెలిపారు. ఎయిమ్స్‌లో 50 సర్వర్లు ఉండగా.. నాలుగు సైబర్ దాడికి గురయ్యాయి.

# రోల్ మోడల్ పాత్ర పోషిస్తున్న హోంగార్డుల సేవలు అనిర్వచనీయం: పోలీస్ కమిషనర్



ఖమ్మం, డిసెంబర్ 6 : (నేటినిజం ప్రతినిధి): సమాజంలో రోల్ మోడల్ పాత్ర పోషిస్తున్న హోంగార్డు ఆఫీసర్ల సేవలు అనిర్వచనీయమని పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ అన్నారు. 60వ హోంగార్డు ఆవిర్భవ దినోత్సవం మంగళవారం పోలీస్ శిక్షణ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి పోలీస్ కమిషనర్ ముఖ్యతిదిగా పాల్గొన్నారు. ముందుగా హోంగార్డు ఆఫీసర్ల నుండి గౌరవ వందనం స్వీకరించారు. పరేడ్ కమాండర్ గా వేంకటేశ్వర్లు వ్యవహరించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ... పోలీస్ శాఖ విధులకు సహకారం అందించేందుకు స్వచ్ఛంద సంస్థగా ఏర్పడిన హోంగార్డు ఆర్గనైజేషన్ ప్రస్తుత సమాజంలో ప్రత్యేక స్థానం ఉందని ఇదే స్ఫూర్తితో వృత్తి సామర్థ్యాన్ని పెంపొందిస్తూ.. భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలవాలని సూచించారు.

నేర నియంత్రణలో, శాంతిభద్రలు, ట్రాఫిక్ నియంత్రణ, బ్లూకోల్ట్స్, పెట్రోల్‌కార్ డ్రైవర్లు కార్యాలయాల భద్రత, రాత్రి గస్తీ, బందోబస్తు విధులు నిర్వహిస్తూ కీలకమైన బాధ్యతలు చేపడుతున్నారని కొనియాడారు. కోవిడ్ సమయంలో సైతం ఫ్రంట్ లైన్ వారియర్ గా కీలకపాత్ర పోషించారని అన్నారు. ఇటీవల కాలంలో ఇద్దరు హోంగార్డులు గుండెపోటుతో మరణించడం దురదృష్టకరమని,భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా విధిగా మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని, ఎప్పటికప్పుడు ఆరోగ్య పరిక్షలు నిర్వహించాలని పోలీస్ అధికారులకు ఆదేశించారు. అనంతరం వాలీబాల్, టాగ్ ఆఫ్ వార్, మ్యూజికల్ చైర్ క్రీడలలో గెలుపొందిన హోంగార్డు ఆఫీసర్లకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ లాడఆర్డర్ సుభాష్ చంద్ర బోస్, ఏఆర్ అడిషనల్ డీసీపీ కుమారస్వామి, ఖమ్మం రూరల్ ఏసీపీ భస్వారెడ్డి, ఎస్బి ఏసీపీ ప్రసన్న కుమార్, సీసీఎస్ ఏసీపీ రవి, సిఐలు చిట్టిబాబు, సర్వయ్య, రామకృష్ణ, ఆశోక్ కుమార్, ఆర్ఐ లు శ్రీశైలం, రవి, తిరుపతి పాల్గొన్నారు.

# అజ్ఞానమును నిర్మూలించడానికి ధ్యానమార్గమే సరైన మార్గం

-న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్



సంగారెడ్డి డిసెంబర్ 6 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ); అజ్ఞానమును నిర్మూలించడానికి ధ్యానమార్గమే సరైన మార్గమని న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ అన్నారు.సదాశివపేట పట్టణంలో పరమ శివ పిరమిడ్ ధ్యాన కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి పత్రీజీ ఆశయాలతో ముందుకు వెళ్తున్న రాష్ట్ర కమిటీ వాళ్లు, జిల్లా కమిటీ వాళు, హాజరై పరమశివ పిరమిడ్ ధ్యాన కేంద్రం ను పత్రీజీసంకల్ప ఆశ దృక్పథంతో నిర్మాణాన్ని కొనసాగిస్తూ ముందుకు వెళుతున్న సంగారెడ్డి జిల్లా పిరమిడ్ మాస్టర్ లకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. పత్రీజీ ఆకాంక్ష మేరకు ప్రజల్లో అజ్ఞానమును నిర్మూలించడానికి ధ్యానమార్గమే సరైన మార్గమని ముందుకు కొనసాగుతున్న న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ గారికి పిరమిడ్ స్పిరిచువల్ మూమెంట్స్ ప్రధాన కార్యదర్శి మారం శివరాం పిరమిడ్ మాస్టర్ గారు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.సంగారెడ్డి జిల్లా మొత్తం ధ్యానులుగా జ్ఞానులుగా మారాలని , పరమశివ పిరమిడ్ ధ్యాన కేంద్రం నిర్మాణ పనులకు తెలంగాణ రాష్ట్ర ప్రజలు సహకరించి భావితరాలకు బంగారు భవిష్యత్తు బాటను చూపే విధంగా సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. అందుకు నిదర్శనమైన కడ్తాల్ పిరమిడ్ ధ్యాన కేంద్రం ను సందర్శించి ధ్యాన విలువలు తెలుసుకొని పిరమిడ్ నిర్మాణాలకు సహకరించాలని తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో పిరమిడ్ మాస్టర్లు ప్రకాష్ , అశోక్, సంగప్ప, రాఘవరెడ్డి,విష్ణువర్ధన్, సంగన్న మరియు మహిళ ధ్యానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

# రాష్ట్రపతి పర్యటనలో 'వాడిన రోజా'

అమరావక్తి డిసెంబర్ 6 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );ఎక్కడైనా.. ఎప్పుడైనా.. తన హవాను నిరూపించుకునేందుకు రెడీగా ఉండే ఏపీ మంత్రి వైసీపీ ఫైర్ బ్రాండ్ నాయకురాలు ఆర్కే రోజా.. పరిస్తితి 'వాడిన రోజా'లా మారిందనే కామెంట్లు వినిపిస్తున్నాయి. ఆమెను సొంత పార్టీ నాయకులు మంత్రులే పట్టించుకోలేదని పెద్ద ఎత్తున కామెంట్లు హల్చల్ చేస్తున్నాయి. అందునా.. రాష్ట్రపతి పర్యటనలోనే రోజాకు తీరని అవమానం జరిగిందని తెలుస్తోంది. దీంతో ఫైర్ బ్రాండ్ జబర్దస్త్ రోజాకు పొలిటికల్ ఘుమఘుమలు తగ్గాయా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.ఇంతకీ ఏం జరిగిందంటే.. దేశ ప్రథమ పౌరురాలు ద్రౌపది ముర్ము.. రాష్ట్రపతిగా బాద్యతలు చేపట్టాక తొలిసారి ఏపీకి వచ్చారు. రెండు రోజుల పాటు పర్యటించారు. అయితే ఆమె ఒక ప్రాంతంలోనే కాకుండా రాష్ట్రంలో మూడు ప్రాంతాల్లో పర్యటించారు. విజయవాడ విశాఖ తిరుపతిలో సుడిగాలి పర్యటనలు చేశారు. ఈ క్రమంలో రాష్ట్రపతి వెంట గౌరవార్థం ఉండాల్సిందిగా సీఎం జగన్ ఆదేశాల మేరకు పర్యాటక మంత్రి ఆర్కే రోజా.. ఈ రెండు రోజులు రాష్ట్రపతి పర్యటనకే తన షెడ్యూల్ కేటాయించారు. దీంతో రోజా ఆదివారం సోమవారం కూడా రాష్ట్రపతి వెంటే ఉన్నారు.విజయవాడలో జరిగిన అన్ని కార్యక్రమాలు సహా విశాఖలో జరిగిన నేవీడే కార్యక్రమానికి కూడా రోజా హాజరయ్యారు. ఇక్కడ మంత్రిగా రోజాకు సమున్నత గౌరవమే దక్కింది. రాష్ట్రపతి గౌరవార్థం ఇచ్చిన విందులోనూ ఆమె పాల్గొని భోంచేశారు. అయితే ఎటొచ్చీ.. సీమ ప్రాంతంలోని తిరుపతి(రోజా సొంత జిల్లా కూడా)లో సోమవారం జరిగిన రాష్ట్రపతి పర్యటనలో మాత్రం రోజాకు ఊహించని షాక్ తగిలిందని అంటున్నారు.తిరుమలలో రాష్ట్రపతి శ్రీవారి దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆమెను ఆమె వెంట వచ్చిన కుటుంబ సభ్యురాలిని మాత్రమే లోపలికిపంపించి రోజాను తర్వాత పంపించారని అంటున్నారు.ఇక తర్వాత జరిగిన పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో జరిగిన కార్యక్రమంలో అసలు రోజాను ఎవరూ పట్టించుకోలేదు. దీనికి కారణం ఈ కార్యక్రమం అంతా కూడా రోజా ప్రత్యర్థిగా భావించే మరో మంత్రి వైసీపీ కీలక నాయకుడు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేతుల మీదుగా జరగడవే. దీంతో రోజాను విశ్వవిద్యాలయంలో ఎవరూ పట్టించుకోకపోగా.. వేదికపై కూడా కూర్చునే అవకాశం ఇవ్వలేదు. దీంతో వేదిక కింద భాగంలో రెండో వరులో కూర్చున్నారు.ఇక తిరుపతి విమానాశ్రయంలో రాష్ట్రపతికి వీడ్కోలు పలికే కార్యక్రమంలోనూ రోజాకు ప్రాధాన్యం దక్కలేదని తెలుస్తోంది. ఆమె బదులు కార్యక్రమం అంతా కూడా మంత్రులు నారాయణ స్వామి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నడిపించారు. వీరిద్దరూ కూడా రోజాకు వ్యతిరేక వర్గంగానే ఉన్నారు. మొత్తానికి రోజాకు సొంత జిల్లాలోనే అవమానం జరిగిందనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.

# తిరుమలలో తగ్గిన భక్తుల రద్దీ- శ్రీవారి దర్శనానికి 6 గంటల సమయం



తిరుపతి, డిసెంబర్ 6: కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దర్శనానికి భక్తులు భారీగా తరలివచ్చారు. నేడు భక్తుల రద్దీ కొంత తక్కువగానే ఉండడంతో శ్రీవారి దర్శనానికి 6 గంటల సమయం పడుతోంది.

భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా టీటీడీ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. సోమవారం తిరుమల శ్రీవారిని 66,020 మంది భక్తులు దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. నిన్న స్వామివారి హుండీ ఆదాయం రూ.4.37 కోట్లు వచ్చినట్టు తిరుమల తిరుపతి దేవస్థానం వెల్లడించింది. శ్రీవారికి 29,195 మంది భక్తులు తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

# విషాదం చెరువులో మునిగి తండ్రి- కాపాడబోయి కొడుకు మృతి..

అమరావతి: డిసెంబర్ 6: నెల్లూరు జిల్లా ఓజిలి మండలం గ్రద్దగుంటలో విషాదం చోటుచేసుకుంది. చెరువులో మునిగి తండ్రి, కొడుకు మృతి చెందారు. వివరాలు ఇలా ఉన్నాయి.. గేదెలను కడుగుతూ తండ్రి చెంగయ్య చెరువలో మునిగిపోయాడు. తండ్రి కోసం చెరువులో దిగిన వెతుకుతూ కొడుకు నాగార్జున మృతి చెందాడు. దీంతో గ్రద్దగుంటలో విషాదఛాయలు అలుముకున్నాయి. కుటుంబానికి పెద్దదిక్కును కోల్పోయామని కుటుంబ సభ్యుల రోదనలు స్థానికులను కలిచివేశాయి.

# సుస్థిర వ్యవసాయం కోసం భూసార పరిరక్షణ అనే అంశంపై ఏర్పాటైన జాతీయ సదస్సును ప్రారంభించిన కేంద్ర వ్యవసాయ మంత్రి




న్యూఢిల్లీ, డిసెంబర్ 6: సుస్థిర వ్యవసాయం కోసం భూసార పరిరక్షణ అనే అంశంపై ఏర్పాటైన జాతీయ సదస్సును ఈరోజు కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి శ్రీ నరేంద్ర సింగ్ తోమర్ ప్రారంభించారు. సదస్సులో మాట్లాడిన కేంద్ర మంత్రి వ్యవసాయం, ఇతర అవసరాల కోసం రసాయనాలను ఉపయోగించడం వల్ల భూసారం తగ్గిపోతున్నదని అన్నారు. క్షీణిస్తున్న భూసారంతో పాటు వాతావరణంలో వస్తున్న మార్పులు ఆందోళన కలిగిస్తున్నాయని అన్నారు. ఈ రెండు సమస్యలు భారతదేశంతో పాటు ప్రపంచ దేశాలకు ఆందోళన కలిగిస్తున్నాయని శ్రీ తోమర్ పేర్కొన్నారు. వాతావరణ మార్పుల అంశానికి ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. వాతావరణంలో వస్తున్న మార్పుల వల్ల చోటుచేసుకుంటున్న పరిణామాలను గమనిస్తున్న శ్రీ మోదీ సమస్య పరిష్కారం కోసం ప్రణాళికలు రూపొందిస్తున్నారని శ్రీ తోమర్ వివరించారు. ప్రణాళికల అమలుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు అమలు చేస్తుందని అన్నారు. సుస్థిర అభివృద్ధి లక్ష్య సాధనకు శ్రీ మోదీ కట్టుబడి ఉన్నారని శ్రీ తోమర్ స్పష్టం చేశారు.

ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ మరియు ప్రపంచ భూసార దినోత్సవం సందర్భంగా జర్మనీలోని ఫెడరల్ మినిస్ట్రీ ఫర్ ఎకనామిక్ కోఆపరేషన్ అండ్ డెవలప్మెంట్ (ఃఓజి)కి అనుబంధంగా ఉన్న ఉఏజి సహకారంతో నీతి ఆయోగ్ ఏర్పాటు చేసిన సదస్సులో శ్రీ తోమర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. భూమిలో సేంద్రియ కార్బన శాతం తగ్గిపోవడం భారతదేశానికి తీవ్రమైన ఆందోళన కలగజేస్తున్నదని శ్రీ తోమర్ అన్నారు. సవాలును ఎదుర్కొని భూసార పరిరక్షణ కోసం పర్యావరణానికి మేలు చేసే సహజ వ్యవసాయాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని అన్నారు. సహజ వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు ప్రధాన మంత్రి శ్రీ మోదీ నేతృత్వంలోని భారత ప్రభుత్వం రాష్ట్రాలతో కలిసి పనిచేస్తోందని ఆయన వివరించారు. వ్యవసాయం కోసం ప్రభుత్వం భారతీయ సహజ వ్యవసాయ విధానంలో మార్పులు తెచ్చిందని అన్నారు. భారతదేశంలో పురాతన కాలంలో సహజ వ్యవసాయ విధానాలు ఉపయోగించారని పేర్కొన్నారు. పురాతన కాలంలో ప్రకృతితో ప్రజలు మమేకమై జీవనం సాగించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. సహజ వ్యవసాయ విధానాలను ప్రోత్సహించడానికి ఆంధ్రప్రదేశ్, గుజరాత్ వంటి రాష్ట్రాలు హిమాచల్ ప్రదేశ్, ఒడిశా, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, తమిళనాడు మొదలైన రాష్ట్రాలు వినూత్న విధానాలు అమలు చేస్తున్నాయని తెలిపారు. ఏడాది కాలంలో 17 రాష్ట్రాల్లో 4.78 లక్షల హెక్టార్ల భూమి సహజ వ్యవసాయం కిందకు వచ్చిందని తెలిపిన శ్రీ తోమర్ సహజ వ్యవసాయాన్ని ప్రోత్సహించడానికి కేంద్ర ప్రభుత్వం ఒక ప్రత్యేక పథకంగా నేషనల్ మిషన్ ఆన్ నేచురల్ ఫార్మింగ్ ను . 1,584 కోట్ల రూపాయలతో అమలు చేస్తున్నదని శ్రీ తోమర్ చెప్పారు.నమామి గంగే కార్యక్రమం కింద గంగానది ఒడ్డున సహజ వ్యవసాయం ప్రాజెక్ట్ కొనసాగుతోంది, భారత వ్యవసాయ పరిశోధనా మండలి (ఎఅంఖీ) , కృషి విజ్ఞాన కేంద్రాలు (ఐఎఐలు), కేంద్ర రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయాలు , కళాశాలల నేతృత్వంలో సహజ వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు కార్యక్రమాలు అమలు జరుగుతున్నాయని శ్రీ తోమర్ తెలిపారు.

భూసార పరిరక్షణ కోసం భారత ప్రభుత్వం ఆరోగ్య కార్డులు ఇస్తున్నదని శ్రీ తోమర్ చెప్పారు. రెండు దశల్లో దేశవ్యాప్తంగా 22 కోట్లకు పైగా భూసార కార్డులను రైతులకు పంపిణీ చేశామన్నారు. భూ ఆరోగ్య యాజమాన్య పథకం కింద ప్రభుత్వం మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తుందని తెలిపారు. పథకం కింద వివిధ రకాల భూముల సారాన్ని పరీక్షించేందుకు భూసార పరీక్షా ప్రయోగశాలలు ఏర్పాటయ్యాయని మంత్రి తెలిపారు. ఇప్పటివరకు 499 శాశ్వత భూసార పరీక్షా ప్రయోగశాలలు, 113 మొబైల్ భూసార పరీక్షా ప్రయోగశాలలు, 8,811 మినీ భూసార పరీక్షా ప్రయోగశాలలు, గ్రామస్థాయిలో 2,395 భూసార పరీక్షా ప్రయోగశాలలు నెలకొల్పామని మంత్రి వివరించారు. గతంలో ఉత్పత్తి ఆధారిత వ్యవసాయ విధానాలు ఉండేవని తెలిపిన మంత్రి రసాయనిక సేద్యం వల్ల వ్యవసాయ దిగుబడి పెరిగింది అని అన్నారు. కానీ ప్రస్తుతం పరిస్థితి మారిందని, వాతావరణ మార్పులతో భూసార పరిరక్షణ అంశం పెద్ద సవాలుగా మారిందని అన్నారు. ప్రకృతి సూత్రాలకు విరుద్ధంగా భూమిని దోపిడీ చేసేందుకు ప్రయత్నిస్తే పరిణామాలు ప్రమాదకరంగా ఉంటాయన్నారు. రసాయనిక వ్యవసాయం వల్ల భూసారం తగ్గిపోతున్నదని శ్రీ తోమర్ అన్నారు. భూసారాన్ని రక్షించి, పర్యావరణ పరిరక్షణ బాధ్యతగా గుర్తించి ప్రపంచ దేశాలు పనిచేయాలని ఆయన సూచించారు. సమావేశంలో నీతి ఆయోగ్ వైస్ చైర్మన్ శ్రీ సుమన్ బెర్రీ, సభ్యులు ప్రొ.రమేష్ చంద్, సీఈవో శ్రీ పరమేశ్వరన్ అయ్యర్, సీనియర్ సలహాదారు శ్రీమతి నీలం పటేల్, కేంద్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ (ఝూన్సీ) డాక్టర్ ఎకె సింగ్ మరియు డ్రిక్ స్టైఫీస్, పలువురు శాస్త్రవేత్తలతో పాటు, విధాన రూపకర్తలు మరియు ఇతర వాటాదారులు హాజరయ్యారు. సదస్సులో వివిధ సాంకేతిక అంశాల పై నిపుణులు ప్రసంగించారు.

# కాశీ తమిళ సంఘంలో భాగంగా బనారస్ హిందూ విశ్వవిద్యాలయం కేంద్ర గ్రంథాలయంలో అరుదైన తమిళ పుస్తకాలు, తాళపత్రాల ప్రదర్శన



న్యూఢిల్లీ, డిసెంబర్ 6: వారణాసిలోని బనారస్ హిందూ విశ్వవిద్యాలయం కేంద్ర గ్రంథాలయంలో అరుదైన తమిళ పుస్తకాలు, రాత ప్రతుల ప్రదర్శనను ప్రారంభించారు. భారతీయ భాష సమితి అధ్యక్షుడు, కాశీ తమిళ సంఘం చీఫ్ కన్వీనర్ శ్రీ చాము కృష్ణశాస్త్రి ఈ ప్రదర్శనను ప్రారంభించారు.

విశ్వవిద్యాలయంలో జరుగుతున్న కాశీ తమిళ సంఘంలో భాగంగా, సాయాజీ రావ్ గైక్వాడ్ కేంద్ర గ్రంథాలయం ఈ ప్రదర్శనను నిర్వహించింది. 1890ల నుంచి రాసిన వివిధ తమిళ గ్రంథాలు ఉ 17, 18వ శతాబ్దాల తమిళ గ్రంథ లిపిలో ఉన్న 12 రాతప్రతులను ప్రదర్శిస్తున్నారు. తొలి తమిళ నాటకాల మొదటి ప్రతులు, అనీబిసెంట్‌కు బహుమతిగా ఇచ్చిన పుస్తకాలు, తమిళ సంగీత రీతులను వివరించే ఒక పుస్తకం, కుమారగురుబర పుస్తకాలు, శైవ తత్వశాస్త్రాన్ని వివరించే పుస్తకాలు, భారతి పుస్తకాలు, రామాయణం, మహాభారతం అనువాదాలు మొదలైనవి ఈ ప్రదర్శనలో ఉన్నాయి.డిసెంబర్ 5 నుంచి 16వ తేదీ వరకు, 12 రోజుల పాటు ప్రతిరోజూ ఉదయం 11:00 నుంచి రాత్రి 7:00 గంటల వరకు ఈ విలువైన పుస్తకాల ప్రదర్శన నిర్వహిస్తారు. కేంద్ర గ్రంథాలయం సెంట్రల్ హాల్ పక్కనే ఉన్న 'మాన్యుస్క్రిప్ట్స్ అండ్ రేర్ డాక్యుమెంట్స్' విభాగంలో వీటిని ప్రదర్శిస్తున్నారు.

ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన శ్రీ కృష్ణశాస్త్రి మాట్లాడుతూ, ఇలాంటి పురాతనడ అరుదైన పత్రాలను విశ్వవిద్యాలయ గ్రంథాలయంలో చక్కగా భద్రపరచడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ పత్రాలను సరిగ్గా వర్గీకరించి పరిశోధకుల కోసం అందుబాటులో ఉంచాలని కోరారు. వాటిని అర్థం చేసుకోవడం ప్రస్తుత కాలానికి అవసరమని చెప్పారు.

ఉపాధ్యాయులు, విద్యార్థులు, కాశీ తమిళ సంగమానికి వచ్చేవాళ్లంతా ఈ ప్రదర్శనను సందర్శించాలని ఉప గ్రంథాలయాధికారి డా.సుచితా సింగ్ ఆహ్వానం పలికారు.సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ క్లాసికల్ తమిళ్ డైరెక్టర్ ప్రొ.చంద్రశేఖరన్, బనారస్ హిందూ విశ్వవిద్యాలయం గ్రంథాలయాధికారి డా.దేవేంద్ర కుమార్ సింగ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సహాయ గ్రంథాలయాధికారి డా. ఆర్.పరమేశ్వరన్, తమిళ విభాగానికి చెందిన ఇద్దరు సహాయ ఆచార్యులు డా. టి.జగతీశన్, డా.విఘ్నేష్ ఆనంద్, తమిళం చదువుతున్న విద్యార్థులు, తమిళ భాష ప్రచారకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# 2022 ఆర్థిక సంవత్సరంలో డిస్కమ్‌ల సాంకేతిక మరియు వాణిజ్య నష్టాలలో గుర్తించబడిన తగ్గింపు

న్యూఢిల్లీ, డిసెంబర్ 6: డిస్కమ్‌ల సాంకేతిక మరియు వాణిజ్య నష్టాలు ఎఫ్‌వై2021లో ది22% ఉండగా ఎఫ్‌వై2022లో ది17%కు గణనీయంగా తగ్గాయిసరాసరి సరఫరా వ్యయం మరియు సగటు వాస్తవిక రాబడి మధ్య వ్యత్యాసం ఎఫ్‌వై2021లో రూ. 0.69/ కెడబ్ల్యూహెచ్ ఉండగా ఎఫ్‌వై2022లో రూ.0.22/కెడబ్ల్యూహెచ్ తగ్గింది.

మొత్తం సాంకేతిక మరియు వాణిజ్య నష్టం (ఎటిడసి నష్టం) మరియు ఏసిఎస్-ఏఆర్ఆర్ గ్యాప్ డిస్కామ్ పనితీరుకు ముఖ్య సూచికలు. గత 2 సంవత్సరాలలో దేశంలోని డిస్కామ్‌ల ఎటిడసి నష్టం 21-22% వద్ద ఉంది. యుటిలిటీల పనితీరును మెరుగుపరచడానికి విద్యుత్ మంత్రిత్వ శాఖ అనేక చర్యలను ఏర్పాటు చేసింది. 96% కంటే ఎక్కువ ఇన్‌పుట్ ఎనర్జీకి దోహదపడే 56 డిస్కమ్‌లలోని ఎఫ్‌వై2022 డేటా యొక్క ప్రాథమిక విశ్లేషణ, డిస్కమ్‌ల యొక్క ఎటిడసి నష్టాలు ఎఫ్‌వై 2021లో ది22% ఉండగా ఎఫ్‌వై 2022లో ది17%కి గణనీయంగా తగ్గాయని సూచిస్తుంది.

ఎటిడసి నష్టాలను తగ్గించడం వల్ల యుటిలిటీల ఆర్థిక స్థితి మెరుగుపడుతుంది. ఇది సిస్టమ్‌ను మెరుగ్గా నిర్వహించడానికి మరియు అవసరాలకు అనుగుణంగా పవర్‌ను కొనుగోలు చేయడానికి వీలు కల్పిస్తుంది. తద్వారా వినియోగదారులకు మేలు చేస్తోంది. ఏటిడసి నష్టాల తగ్గింపు ఫలితంగా సగటు సరఫరా వ్యయం (ఏసిఎస్) మరియు సగటు వాస్తవిక రాబడి (ఏఆర్ఆర్) మధ్య అంతరం తగ్గింది.ఏసిఎస్-ఏఆర్ఆర్ గ్యాప్ (సబ్సిడీ పొందే ప్రాతిపదికన, రెగ్యులేటరీ ఆదాయం మరియు ఉద్ (గ్రాంట్ మినహా) ఎఫ్‌వై2021లో 0.69/కెడబ్ల్యూహెచ్ నుండి ఎఫ్‌వై2022లో రూ.0.22/కెడబ్ల్యూహెచ్‌కు తగ్గింది.

ఒక సంవత్సరంలో ఎటిడసి నష్టాలు 5% మరియు ఎసిఎస్-ఎఆర్ఆర్ గ్యాప్‌లో 47 పైసలు క్షీణించడం విద్యుత్ మంత్రిత్వ శాఖ చేపట్టిన అనేక కార్యక్రమాల ఫలితం. 04 సెప్టెంబరు 2021న విద్యుత్ మంత్రిత్వ శాఖ పిఎఫ్‌సి మరియు ఆర్ఈసి ప్రుడెన్షియల్ నిబంధనలను సవరించింది. నష్టపోతున్న డిస్కమ్‌లు పిఎఫ్‌సి మరియు ఆర్ఈసి నుండి ఫైనాన్సింగ్‌ను పొందలేవని అందించడానికి విద్యుత్ రంగానికి రుణాలు ఇచ్చే ఏజెన్సీలు ఒక చర్యను రూపొందించే వరకు వాటిని పొందలేవు. నిర్దిష్ట కాల వ్యవధిలో నష్టాలను తగ్గించుకోవడానికి ప్రణాళికలు రూపొందించడం మరియు దానికి తమ రాష్ట్ర ప్రభుత్వ నిబద్ధతను పొందడం వంటి చర్యలు చేపట్టాయి. డిస్కమ్‌ల ద్వారా పంపిణీ వ్యవస్థను పటిష్టం చేయడానికి ఏదైనా పథకం కింద భవిష్యత్తులో ఏదైనా సహాయం అందించబడుతుందని విద్యుత్ మంత్రిత్వ శాఖ నిర్ణయించింది. అది తన ఎటిడసి నష్టాలను /ఎసిఎస్-ఎఆర్ఆర్ గ్యాప్‌ను నిర్దేశిత స్థాయికి తగ్గించడానికి పూనుకుంటేనే నష్టాలను చవిచూస్తున్న డిస్కామ్‌కు అందుబాటులో ఉంటుంది. ఒక నిర్దిష్ట కాలవ్యవధిలోపు మరియు దానికి వారి రాష్ట్ర ప్రభుత్వ నిబద్ధతను పొందుతుంది. డిస్కామ్ అంగీకరించిన నష్ట తగ్గింపు పథానికి కట్టుబడి ఉంటేనే పథకం కింద నిధులు అందుబాటులో ఉంటాయని పునరుద్ధరించిన పంపిణీ రంగం పథకం నిర్దేశిస్తుంది. విద్యుత్ మంత్రిత్వ శాఖ 15వ ఆర్థిక సంఘం ముందు వరుస ప్రజెంటేషన్‌లు చేసింది, దీని ఫలితంగా 15వ ఆర్థిక సంఘం రాష్ట్రాలు తమ డిస్కమ్‌ల నష్టాలను తగ్గించుకునేందుకు తీసుకుంటున్న చర్యలపై అదనపు రుణాలు తీసుకునే అవకాశాన్ని కల్పించింది. విద్యుత్ మంత్రిత్వ శాఖ 07 అక్టోబర్ 2021న అన్ని డిస్కమ్‌లకు తప్పనిసరి ఎనర్జీ అకౌంటింగ్ మరియు ఎనర్జీ ఆడిటింగ్ కోసం నిబంధనలను జారీ చేసింది. 03 జూన్ 2022న, విద్యుత్ మంత్రిత్వ శాఖ ఆలస్య చెల్లింపు సర్‌చార్జ్ నిబంధనలను జారీ చేసింది, ఇది పంపిణీ సంస్థలు ఐఎస్‌టిఎస్ నుండి డ్రా అయిన విద్యుత్‌కు తక్షణమే చెల్లించకపోతే, పవర్ ఎక్స్ఛేంజ్‌కి వారి యాక్సెస్ నిలిపివేయబడుతుంది. విద్యుత్ మంత్రిత్వ శాఖ కూడా నష్టాన్ని తగ్గించే చర్యలను చేపట్టేందుకు ఆర్‌డిఎస్ఎస్ కింద అవసరమైన ఆర్థిక సహాయం అందించడానికి పంపిణీ సంస్థలతో కలిసి పని చేసింది.

విద్యుత్ మంత్రిత్వ శాఖ రాష్ట్ర ప్రభుత్వాలు అలాగే పంపిణీ సంస్థలు సంస్కరణలను అమలు చేయడానికి మరియు ఉత్తమ పద్ధతులను అవలంబించడానికి చేసిన సమిష్టి ప్రయత్నాల ఫలితంగా పై మెరుగుదల ఏర్పడింది. ఫలితంగా విద్యుత్ వ్యవస్థ సాధ్యత మెరుగుపడింది. విద్యుత్ డిమాండ్ పెరుగుతోంది మరియు పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా విద్యుత్ రంగం విస్తరించేందుకు మరిన్ని పెట్టుబడులు అవసరం కాబట్టి ఇది అవసరం; విద్యుత్ రంగం ఆచరణీయంగా ఉంటేనే పెట్టుబడులు వస్తాయి.

# గ్రామపంచాయతీ కార్యకలాపాలు ఈ ఆఫీసులో పొందుపరచాలి-జిల్లా కలెక్టర్ ఎస్. కృష్ణ ఆదిత్య.





ములుగు , డిసెంబర్ 6: (నేటినిజం ప్రతినిధి): ప్రతి గ్రామపంచాయతీ కార్యకలాపాలు ఈ ఆఫీసులో పొందుపరచాలని జిల్లా కలెక్టర్ ఎస్. కృష్ణ ఆదిత్య అధికారులను ఆదేశించారు.

గురువారం మంగపేట మండలం రాజుపేట గ్రామం రైతు వేదికలో జిల్లా కలెక్టర్ ఎస్. కృష్ణ ఆదిత్య ఐటిడిఏపీవో అంకిత్ తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మండల ప్రత్యేక అధికారులు అటవీశాఖ అధికారులు పంచాయతీ కార్యదర్శులు గ్రామపంచాయతీ యొక్క ఆదాయాన్ని గ్రామంలో ఉన్న ఇండ్ల నిర్మాణం, నిర్మాణ అనుమతులు ఈ ప్రొటోల్లో నమోదు తప్పనిసరి చేయాలని అధికారులను ఆదేశించారు.

సానిటేషన్ హరితహారం ఆర్డబ్ల్యూఎస్ ఈఈ తో గ్రామంలో ప్రతి ఇంటికి నల్ల కలెక్షన్ ఉందా మిషన్ భగీరథ ద్వారా నీరు సరఫరా చేస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు.

వ్యవసాయ శాఖ ఏఇఓల తో ప్రతి రైతుకి రైతు బంధు, రైతు బీమా వస్తుందా అని అడిగి తెలుసుకున్నారు.

అటవీ శాఖ అధికారులతో ఆర్ఓఎఫ్ ఆర్ పోడు భూముల సర్వే వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ప్రతి గిరిజన గ్రామంలో గ్రామసభలు నిర్వహించి అర్హులు అయినా అందరికీ ఆర్ ఓ ఎఫ్ పట్టాలు ఇచ్చేలా చూడాలన్నారు.

డీసీడి తో ఈ మండలంలో పౌష్టికాహార లోపంతో బాధపడుతున్న పిల్లలు ఎంతమంది ఉన్నారని వారి వివరాలు తెలుసుకున్నారు.

పిల్లలు బలంగా ఉండటానికి బాల అమృతం సరిపోను వచ్చిందా అని అడిగి తెలుసుకున్నారు.

ప్రతి పిల్లవాడిని అడాప్ట్ చేసుకునే విధంగా అధికారులు చొరవ చూపాలని వారిపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని అన్నారు.

అంగన్వాడి సెంటర్స్ నిర్మాణ మరమ్మత్తులు పూర్తి అయిన వాటి గురించి అడిగి తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ తుల రవి, డిపిఓ వెంకయ్య, తహసిల్దార్ శ్రీనివాసులుఎంపీడీవో శ్రీధర్ సంబంధిత శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సున్నం బట్టీలో.. పొగ తట్టుకోలేక కార్మికుడు మృతి

అమరావతి: డిసెంబర్ 6: పల్నాడు జిల్లా పిడుగురాళ్లలో సున్నం బట్టీలోని పొగ తట్టుకోలేక బట్టీ కార్మికుడు మృతిచెందాడు. పట్టణంలోని శంకర్ కాట వెనుక గల బీఆర్ కే బట్టిలో పనిచేస్తూ పొయ్యి వద్ద సున్నం లాగుతుండగా వచ్చే పొగ వల్ల శ్వాస ఆగి పట్టణానికి చెందిన అంబురు నాగేశ్వరావు (36) మరణించాడు. మృతునికి ముగ్గురు ఆడ పిల్లలున్నారు. కాగా బట్టీ యాజమాన్యం ఇంత వరకు స్పందించలేదని, యాజమాన్యం నిర్లక్ష్యం వల్లనే అతను ప్రాణాలు కోల్పోవాల్సి వచ్చిందని .. మృతదేహంతో బట్టి వద్దే మృతుని బంధువుల ఆందోళన చేస్తున్నారు.



అభ్యుదయ రచయితల సంఘం (గుంటూరు జిల్లా శాఖ)

ఆహ్వానము

చలపాక ప్రకాష్ 'కరోనా నానీలు' హిందీ అనువాదం




कोरोना का कोहराम

కరోనా కా కొహరామ్ ఆవిష్కరణ

తేది: 10 డిసెంబర్ 2022 శనివారం సాయంత్రం 6 గం.లకు

వేదిక: గుంటూరు పుస్తక మహోత్సవ ప్రాంగణం, ఏ.ఎల్.బి.ఈడి కాలేజ్, లాడ్జి సెంటర్, గుంటూరు

సభాధ్యక్షులు: సోమేపల్లి వెంకట సుబ్బయ్య, అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం

పుస్తకావిష్కర్త: పెనుగొండ లక్ష్మీనారాయణ, జాతీయ కార్యదర్శి, అభ్యుదయ రచయితల సంఘం

పుస్తక సమీక్ష: షేక్ కాశీంబి, విశ్రాంత హిందీ అధ్యాపకురాలు, కవయిత్రి

హిందీ అనువాద రచయిత: డా. వెన్నా వల్లభరావు, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత

మూలగ్రంథ రచయిత: చలపాక ప్రకాష్

సాహితీ ప్రియులందరికీ ఇదే మా ఆహ్వానం

# మునిసిపాలిటీలో డెవలప్‌మెంట్ వర్క్స్.. ప్రతిపాదనలపై చర్చించిన అధికారులు

హైదరాబాద్, డిసెంబర్ 6: వికారాబాద్ మునిసిపల్ పరిధిలో కొత్త ప్రతిపాదనలతో అభివృద్ధి పనులను చేపట్టేందుకు చర్యలు చేపట్టాలని మున్సిపల్ డైరెక్టర్ సత్యనారాయణ సంబంధిత అధికారులను సూచించారు. ఇవ్వాల (మంగళవారం) కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో కలెక్టర్ నిఖిల, జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ, పబ్లిక్ హెల్త్ ఇ యన్ సి, ఎస్ ఇ లతో కలసి అభివృద్ధి పనులపై సమీక్ష చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వికారాబాద్ మున్సిపల్ పరిధిలో కొత్త ప్రతిపాదనలతో రోడ్డు వైడెనింగ్, సెంట్రల్ లైటింగ్ పనులతో పాటు జంక్షన్ల వద్ద అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు ఆయన తెలియజేశారు. కొత్త డివైడర్లు, రైల్వే వంతెన, అర్బన్ పార్క్ అభివృద్ధితో పాటు జంక్షన్ల వద్ద ఉన్న పాత విగ్రహాలను తొలగించి కొత్తవి ఏర్పాటు చేయడంపై అధికారులతో చర్చించారు.

శివసాగర్ చెరువు బండు అభివృద్ధి పనులు చేపట్టి వికారాబాద్ పట్టణాన్ని అందంగా తీర్చి దిద్దినన్నట్లు మున్సిపల్ డైరెక్టర్ సత్యనారాయణ తెలియజేశారు. కలెక్టర్ సూచనల మేరకు ఈ పనులను చేపట్టానన్నట్లు చెప్పారు. జిల్లాలో ఇప్పటివరకు అసంపూర్తిగా ఉన్న సమీకృత మార్కెట్ యార్డులు, వైకుంఠధామాల పనులను ఫిబ్రవరి నెలాఖరులోగా పూర్తి చేయాలన్నారు. రోడ్లకు ఇరువైపులా అవెన్యూ ప్లాంటేషన్ పెంచాలన్నారు. గ్రీన్ బడ్జెట్ వినియోగించి పట్టణాన్ని అందంగా తీర్చిదిద్దాలని సూచించారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి అశోక్ కుమార్, మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల, మున్సిపల్ కమిషనర్ శరత్ చంద్ర, మున్సిపల్ డీఈ, ఏఈ పాల్గొన్నారు.

# సీఎం షిండే ఏ నిర్ణయమైనా అన్ని పార్టీలను సంప్రదించే తీసుకోవాలి: శరద్‌పవార్

ముంబై, డిసెంబర్ 6: మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల మధ్య రాజుకున్న సరిహద్దు వివాదంపై సీనియర్ రాజకీయ నాయకుడు, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శరద్ పవార్ స్పందించారు. ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే ఏ నిర్ణయం తీసుకున్నా దానికి ముందే రాష్ట్రంలోని అన్ని పార్టీలను సంప్రతించాలని పవార్ సూచించారు.

రేపు పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభం కానున్నాయని, మహారాష్ట్రకు చెందిన ఎంపీలంతా పార్టీలకు అతీతంగా ఒక్కటై, సరిహద్దు వివాదంపై ఒకే స్టాండ్ వినిపించాలని శరద్ పవార్ కోరారు. సమస్యపై కర్ణాటక సీఎంతో సీఎం షిండే చర్చించినప్పటికీ ఆయన (కర్ణాటక సీఎం బసవరాజ్ బొమ్మై) నుంచి ఎలాంటి సానుకూలత కనిపించలేదన్నారు. సమస్యను తప్పుదోవ పట్టించవద్దని, ఎవరూ తమ (మహారాష్ట్ర ప్రజలు) సహనాన్ని పరీక్షించకూడదని శరద్ పవార్ బాధ్యులను సున్నితంగా హెచ్చరించారు.

# జిల్లాల ఏర్పాటుతో పెరిగిన ఉపాధి అవకాశాలు : మంత్రి నిరంజన్ రెడ్డి



వనపర్తి, డిసెంబర్ 6: నూతన జిల్లాల ఏర్పాటుతో ఉపాధి అవకాశాలు పెరిగాయని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి తెలిపారు. జిల్లా కేంద్రంలోని 30వ వార్డులో రూ.2.10 కోట్లతో నిర్మించనున్న సీసీ రహదారికి, నాగవరం తండా సమీపంలో రూ.25 లక్షలతో 29 గుంటలలో నిర్మించబోయే రిజిస్ట్రేషన్ కార్యాలయానికి మంత్రి శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రం భౌగోళికంగా నలువైపులా వేగంగా విస్తరిస్తుందని వివిధ రకాల ద్విచక్ర వాహనాలు, కార్ల షోరూంలు, మార్కెట్లు, మాల్స్ ఏర్పాటు అవుతున్నాయని తెలిపారు. దానికి అనుగుణంగా మౌళిక నదుపాయాలను ఏర్పాటుచేస్తామని వెల్లడించారు. ఏడాదిన్నరలోపు వనపర్తి సమీపంలో ఆహారశుద్ధి పరిశ్రమలు నెలకొల్పుతామన్నారు.

సీఎం కేసీఆర్ అద్భుతమైన ఆలయం నిర్మించారని, స్థానికంగా ఆలయాల నిర్మాణానికి తన వంతు సహకారం అందిస్తానని వెల్లడించారు. ఈ నెల 12 తర్వాత వనపర్తిలోని ప్రతి రోజూ రెండు వార్డుల చొప్పున పర్యటించి సమస్యలు పరిష్కరిస్తానని వివరించారు. అంతర్గత రహదారులు ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేస్తామని అన్నారు. అంతకు ముందు భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి నివాళులు అర్పించారు.

# బడుగు బలహీనవర్గాల ఆశయాల స్ఫూర్తి ప్రధాత అంబేద్కర్ -ఈదురు ఐలయ్య

మహబూబాబాద్, డిసెంబర్ 6 (నేటినిజం ప్రతినిధి): పెద్దవంగర మండల కేంద్రంలో డా.బి ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా పెద్దవంగర టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఈదురు ఐలయ్య , అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి,ఘనంగా నివాళ్ళు అర్పించడం జరిగింది . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ

పేద బడుగు బలహీనవర్గాల ఆశయాల స్ఫూర్తి ప్రధాత, ఆర్థికవేత్త భారత రాజ్యాంగ నిర్మాత,మహనీయుడు భారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్ అని, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్, దేశంలో ఏ రాష్ట్రములో లేని విధంగా అబెంద్కర్ ఆశయాలకు అనుగుణంగా దళితజాతి కోసం దళిత బంధు పథకాన్ని ప్రవేశ పెట్టి దళిత కుటుంబలను ఆర్థికంగా ఆదుకోవాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు.అంతేకాకుండా నూతనంగా నిర్మిస్తున్న సచివాలయనీకి డా. అంబేద్కర్ సచివాలయం అని నామకరణం చేయడం హర్షనియమని అన్నారు.

ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వెనుకదాసుల లక్ష్మి, ఎంపిటిసిల ఫోరమ్ అధ్యక్షులు ఎదునూరి శ్రీనివాస్,గ్రామ పార్టీ అధ్యక్షులు బోనగిరి లింగమూర్తి, మండల ఎస్సి సెల్ అధ్యక్షులు చిలుక బిక్షపతి, దంతలపెల్లి ఉపేందర్, నునవత్ బాలు నాయక్, సుంకరి అంజయ్య, చిలుక సంజీవ,చెరుకు యాకయ్య, ధర్మారపు యాకయ్య,జాటోత్ వెంకన్న,దుంపల వేణు తదితరులు పాల్గొన్నారు.



# ఒక వరుస స్తంభాల ఆధారంగా హైవే ఫ్లైఓవర్ & మెట్రో రైల్‌తో అత్యంత పొడవైన డబుల్ డెక్కర్ వంతెన



న్యూఢిల్లీ, డిసెంబర్ 6: ఒక వరుస స్తంభాల ఆధారంగా హైవే ఫ్లైఓవర్ ఉ మెట్రో రైల్ తో అత్యంత పొడవైన డబుల్ డెక్కర్ వంతెన (3.14 కిమీలు)ను నాగ్‌పూర్‌లో నిర్మించి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానాన్ని సంపాదించిన ఎన్‌హెచ్ఎఐ, మహా మెట్రో బృందాన్ని కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రి శ్రీ నితిన్ గడ్కరీ తన ట్వీట్లలో హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

ఈ ప్రాజెక్టు ఇప్పటికే ఆసియా బుక్, ఇండియా బుక్‌ల రికార్డులను సాధించిందని శ్రీగడ్కరీ పేర్కొన్నారు. ఇప్పుడు ప్రఖ్యాత అవార్డును సాధించడమన్నది మాకు గర్వకారణమైన విషయమన్నారు. ఇవన్నీ సాధ్యమయ్యేందుకు రేయింబవళ్ళు కష్టించి పని చేసిన అద్భుతమైన ఇంజనీర్లు, అధికారులు ఉ కార్మికులకు నేను హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలుపుతూ, వారికి సెల్యూట్ చేస్తున్నానని ఆయన అన్నారు.

ప్రపంచ స్థాయి మౌలిక నదుపాయాలు నిర్మిస్తామని ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ ప్రభుత్వం ఇచ్చిన హామీ ని నెరవేర్చడమే ఇటువంటి అభివృద్ధి అని శ్రీ గడ్కరీ పేర్కొన్నారు.

# న్యూ ఢిల్లీలో "భారతదేశంలో ఆరోగ్యం, సైన్స్‌లో మహిళలు ప్రముఖంగా మారుతున్నారు" అనే అంశంపై సదస్సు

న్యూఢిల్లీ, డిసెంబర్ 6: కేంద్ర రాష్ట్ర మంత్రి (స్వతంత్ర బాధ్యత) సైన్స్ ఉ టెక్నాలజీ; సహాయమంత్రి (స్వతంత్ర బాధ్యత) ఎర్త్ సైన్సెస్; ఎంఓఎస్ పీఎంఓ, పర్సనల్, పబ్లిక్ గ్రీవెన్స్, పెన్షన్స్, అటామిక్ ఎనర్జీ స్పేస్, డాక్టర్ జితేంద్ర సింగ్ రేపు న్యూఢిల్లీలో "భారతదేశంలో ఆరోగ్యం సైన్స్‌లో మహిళలకు నాయకత్వం వహిస్తున్నారు" అనే సదస్సును ప్రారంభిస్తారు. కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి డాక్టర్ భారతి ప్రవీణ్ పవార్, మెలిండా ఫ్రెంచ్ గేట్స్, కో-చైర్ ట్రస్టీ బిల్ మెలిండా గేట్స్ ఫౌండేషన్ ఉ మెన్ లిఫ్ట్ హెల్త్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అమీ బాట్సన్ కూడా సదస్సులో ప్రసంగిస్తారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీ, సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం బయోటెక్నాలజీ ఇండస్ట్రీ రీసెర్చ్ అసిస్టెన్స్ కౌన్సిల్ (బిరాక్), డిబిటికి చెందిన పిఎస్‌యు, విమెన్‌లిఫ్ట్ హెల్త్ గ్రాండ్ ఛాలెంజెస్ ఇండియా సహకారంతో నిర్వహిస్తున్న ఈ సదస్సు మహిళల ప్రాముఖ్యతను తెలియజేస్తుంది ప్రచారం చేస్తుంది. ఆరోగ్యం విజ్ఞాన శాస్త్రంలో నాయకత్వం భారతదేశం గ్లోబల్ హెల్త్ ఎకోసిస్టమ్‌లో నాయకత్వ స్థానాల్లో మహిళల ప్రాతినిధ్యాన్ని బలోపేతం చేయడానికి సాధించగల మార్గాలు లక్ష్యాలను గుర్తించడం ఈ కార్యక్రమం ఉద్దేశం. ఈ సమావేశం గత కొన్ని సంవత్సరాలుగా అపూర్వమైన సవాళ్లను అధిగమించడంలో స్టెమ్ ఆవిష్కరణ ఆరోగ్య సంరక్షణను వారి అలుపెరగని స్థితిస్థాపకత అచంచలమైన పట్టుదలతో అభివృద్ధి చేయడంలో భారతీయ మహిళల విజయాలను గౌరవిస్తుంది. సదస్సుకు ముందు మాట్లాడుతూ, బిరాక్ బయోటెక్నాలజీ విభాగం కార్యదర్శి ఉ చైర్‌పర్సన్ డాక్టర్ రాజేష్ గోఖలే మాట్లాడుతూ "శతాబ్దాలుగా మహిళా నాయకత్వం పరివర్తన చెందింది. నేను మహిళలందరినీ అభినందిస్తున్నాను మన ప్రధాన మంత్రి కలలు కనే అగ్రరాజ్యంగా భారతదేశం మారడానికి, నాయకత్వ స్థానాల్లో ఎక్కువ మంది మహిళలకు సాధికారత కల్పించాల్సిన సమయం ఇదేనని నేను నమ్ముతున్నాను"అని వివరించారు. బిరాక్ సీనియర్ అడ్వైజర్, డీబీటీ ఉ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ అల్కా శర్మ మాట్లాడుతూ, "మహిళల నాయకత్వం ఇప్పుడు అత్యున్నత స్థాయిలో గుర్తింపు పొందింది క్రమంగా పెరుగుతోంది. బిరాక్ వివిధ పథకాలు కార్యక్రమాల ద్వారా, దేశవ్యాప్తంగా పరిశోధకులు, వ్యవస్థాపకులను ప్రోత్సహిస్తున్నాం. మద్దతు ఇస్తున్నాం. మహిళల నాయకత్వంపై జాతీయ దృష్టిని పెంపొందించడంలో ఈ సదస్సు ఖచ్చితంగా సహాయపడుతుంది" ఆమె అన్నారు.

గ్లోబల్ హెల్త్‌కేర్ వర్క్‌ఫోర్స్ ప్రధానంగా మహిళలు అయినప్పటికీ వారు నాయకత్వం నిర్ణయం తీసుకునే స్థానాల్లో, ముఖ్యంగా ఉన్నత కార్యనిర్వాహక లేదా బోర్డు స్థాయిలలో తక్కువ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. స్టెమ్లో తక్కువ ప్రాతినిధ్యం కూడా ప్రధాన ఆందోళనలలో ఒకటి. భారతదేశంలో, హెల్త్‌కేర్ వర్క్‌ఫోర్స్ భాగస్వామ్యం పురుషులు మహిళల మధ్య కొంతవరకు సమానంగా ఉన్నప్పటికీ, నాయకత్వ పాత్రలలో తక్కువ మంది మహిళలు ఉన్నారు. ఈ సమస్య ప్రాముఖ్యతను గుర్తించి, బిరాక్ భారతదేశం అత్యంత క్లిష్టమైన ఆరోగ్య అభివృద్ధి సమస్యలను తగ్గించడానికి శాస్త్రీయ సాంకేతిక పరిశోధనలను ముందుకు తీసుకెళ్లడానికి కృషి చేస్తోంది. వ్యవసాయం, ఆహారం పౌష్టికాహారానికి సంబంధించిన కార్యక్రమాలు తల్లి పిల్లల ఆరోగ్య సమస్యలను తగ్గించడం ద్వారా మహిళలకు ఆరోగ్య ఫలితాలను మెరుగుపరచడంపై కేంద్రీకృతమై ఉన్నాయి. బిరాక్ టై విమెన్ ఇన్ ఎంటర్‌ప్రెన్యూరియల్ రీసెర్చ్ వంటి కార్యక్రమాలు ఔత్సాహిక పరిశోధనలో మహిళలపై దృష్టి సారిస్తాయి.- సైన్స్, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌లో మహిళలను బలంగా ప్రోత్సహించడం గుర్తించడం జరుగుతుంది. కో-హోస్ట్ విమెన్‌లిఫ్ట్ హెల్త్, మిడ్-కెరీర్ మహిళలలో పెట్టుబడులు పెట్టడం ద్వారా వారు నివసించే పని చేసే వాతావరణాలను ప్రభావితం చేయడం ద్వారా ప్రతిభావంతులైన మహిళలను సీనియర్ నాయకత్వంలోకి వేగవంతం చేయడానికి పని చేస్తుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ మాజీ చీఫ్ సైంటిస్ట్ డాక్టర్ సౌమ్య స్వామినాథన్, సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ బయోటెక్నాలజీ విభాగం మాజీ కార్యదర్శి డాక్టర్ రేణు స్వరూప్, నీతి ఆయోగ్ సభ్యుడు డాక్టర్ వినోద్ కుమార్ పాల్, డాక్టర్ రాజీవ్ ఈ సదస్సు వక్తల బృందంలో ఉన్నారు. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ డైరెక్టర్ జనరల్ సెక్రటరీ, హెల్త్ రీసెర్చ్, డాక్టర్ టెస్సీ థామస్, డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఏరోనాటికల్ సిస్టమ్స్, డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్, ఆరోగ్యం సైన్స్‌లో పనిచేస్తున్న అనేక ఇతర ప్రముఖులు కూడా వస్తారు.

డిపార్ట్‌మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీ (డీబీటీ), సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ, వ్యవసాయం, ఆరోగ్య సంరక్షణ, జంతు శాస్త్రాలు, పర్యావరణం పరిశ్రమలలో దాని విస్తరణ, వర్తింపు ద్వారా భారతదేశంలో బయోటెక్నాలజీ పర్యావరణ వ్యవస్థ అభివృద్ధిని ప్రోత్సహిస్తుంది.

డిపార్ట్‌మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీ (డీబీటీ), భారత ప్రభుత్వం, బయోటెక్నాలజీ ఇండస్ట్రీ రీసెర్చ్ అసిస్టెన్స్ కౌన్సిల్ (బిరాక్) ద్వారా ఏర్పాటు చేయబడింది, ఇది లాభాపేక్ష లేని సెక్షన్ 8, షెడ్యూల్ బీ, పబ్లిక్ సెక్టార్ ఎంటర్‌ప్రైజ్, ఇది ఇంటర్‌ఫేస్ ఏజెన్సీగా పని చేస్తుంది. దేశం ఉత్పత్తి అభివృద్ధి అవసరాలకు అనుగుణంగా వ్యూహాత్మక పరిశోధన అభివృద్ధి కార్యకలాపాలను అమలు చేయడానికి అభివృద్ధి చెందుతున్న బయోటెక్నాలజీ పరిశ్రమను ప్రోత్సహిస్తుంది.

ఉమెన్‌లిఫ్ట్ హెల్త్ కాన్ఫరెన్స్ అనేది స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయం చొరవ. 2017 నుండి నిర్వహించబడుతున్నది. ఇది ప్రపంచ ఆరోగ్య సంఘం అంతటా స్థాపించబడిన అభివృద్ధి చెందుతున్న నాయకులను కలుసుకోవడానికి ఆరోగ్య నాయకత్వంలో లింగ సమానత్వాన్ని పెంపొందించడానికి కలిసి పని చేయడానికి ఒక ఫోరమ్‌ను అందించడానికి, వైవిధ్యాన్ని ముందుకు తీసుకెళ్లడానికి పెరుగుతున్న వేగానికి దోహదం చేస్తుంది. గ్లోబల్ హెల్త్‌లో మహిళల నాయకత్వం మహిళల నాయకత్వం కోసం దేశాలు, రంగాలు విభాగాల్లో అవకాశాలు సవాళ్లపై అవగాహనను విస్తరించడం దీని లక్ష్యం.

# దేశానికి ఉన్న ప్రధాన బలం యువశక్తి

**-దేశ ప్రగతిపై వచ్చే 25 ఏళ్లకు విజన్ డాక్యుమెంట్ సిద్ధం చేయాలి**
**-యువశక్తి అవకాశాలు సృష్టించేలా పాలసీల రూపకల్పన**
**-మానవ వనరులు నాలెడ్జ్ ఎకానమి అనుసంధానంతో అద్భుత ఫలితాలు**
**-దేశ జీ-20 వేదికపై తెలుగుదేశం అధినేత చంద్రబాబు పలు సూచనలు**

న్యూ ఢిల్లీ డిసెంబర్ 6 (ఎక్స్‌ప్రెస్ న్యూస్);ఎన్నికల్లో గెలిచామా? ఓడామా..? అనే విషయాలను పక్కన పెడితే.. టీడీపీ అదినేత చంద్రబాబు విజన్ మాత్రం సజీవం. ఆయన ఎక్కడున్నా.. ఏం చేసినా.. విజన్ కే చంద్రబాబు ప్రాదాన్యం ఇస్తున్నారు. ఇస్తారు. తాజాగా కూడా అదే జరిగింది.ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో డిల్లీలో జరిగిన జీ-20 అఖిలపక్ష సమావేశానికి టీడీపీ అధినేత చంద్రబాబు సైతం హాజరయ్యారు. ఈ సదస్సుకు.. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల నుంచి నాయకులు వచ్చారు. ఒక్క తెలంగాణ తప్ప!అయితే అందరిలో ఎందరు నలహాలు నూచనలు ఇచ్చారో తెలియదుకానీ.. చంద్రబాబు మాత్రం తనకు వచ్చిన అవకాశాన్ని దేశ వేదికపై సద్వినియోగం చేసుకున్నారు. జీ-20 సమావేశంలో తెలుగుదేశం అధినేత చంద్రబాబు పలు సూచనలు చేశారు.డిజిటల్ నాలెడ్జ్ అంశంపై చంద్రబాబు మాట్లాడారు. దేశ ప్రగతిపై వచ్చే 25 ఏళ్లకు విజన్ డాక్యుమెంట్ సిద్ధం చేయాలని చంద్రబాబు అన్నారు. వచ్చే 25 ఏళ్లలో భారత్ మొదటి లేదా రెండోస్థానానికి చేరనుందని సమావేశంలో వివరించారు.దేశానికి ఉన్న ప్రధాన బలం యువశక్తి అని చెప్పిన చంద్రబాబు.. వారికి అవకాశాలు సృష్టించేలా పాలసీల రూపకల్పన జరగాలన్నారు. మానవ వనరులు నాలెడ్జ్ ఎకానమి అనుసంధానంతో అద్భుత ఫలితాలు వస్తాయన్నారు.అనంతరం జరిగిన సమావేశాల్లో ప్రధాని మోడీ.. తెలుగుదేశం అధినేత సూచించిన డిజిటల్ నాలెడ్జ్ అంశాన్ని సమావేశంలో ప్రస్తావించారు. భేటీ తర్వాత ప్రధాని మోడీ.. తెలుగుదేశం అధినేత చంద్రబాబును పలకరించారు. సో.. ఎక్కడ ఉన్నా.. కర్పూరపు వాసనను ఎవరూ కప్పిపుచ్చలేరన్నట్టుగా.. చంద్రబాబు విజన్ కూడా అలానే ఉందని అంటున్నారు పరిశీలకులు.

# అంబేద్కర్ ఆలోచనలకు అనుగుణంగా సీఎం కేసీఆర్ పాలన : మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి



నిజామాబాద్, డిసెంబర్ 6: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నిజామాబాద్ జిల్లా వేల్పూర్ మండల కేంద్రంలోని ఆయన విగ్రహానికి రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన సేవలు స్మరించుకున్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం తన జీవితాంతం పాటుపడిన వ్యక్తి డా. బాబా సాహెబ్ అంబేద్కర్ అని మంత్రి వేముల కొనియాడారు. అంబేద్కర్ ఆలోచనలకు అనుగుణంగానే ముఖ్యమంత్రి కేసీఆర్ పాలన రాష్ట్రంలో కొనసాగుతుందన్నారు. ఆయన రాజ్యాంగంలో పొందుపరచిన ఆర్టికల్ 3 వల్లే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైందని గుర్తు చేశారు. అంబేద్కర్‌ని అత్యంత గౌరవించే వ్యక్తి కేసీఆర్ అని అందుకే వారి ఆశయాలు, ఆలోచనలు భారత దేశంలోనే సంపూర్ణంగా అమలు చేస్తున్నది టీఆర్ఎస్ ప్రభుత్వమే అని ఘంటాపథంగా చెబుతున్నాఅన్నారు. ఆ మహనీయుని సేవలను స్మరించుకునే విధంగా కొత్త సెక్రటేరియట్ కు ఆయన పేరు పెట్టుకున్నామని, హుస్సేన్ సాగర్ తీరాన 125 అడుగుల విగ్రహం ఏర్పాటు చేసుకుంటున్నట్లు వెల్లడించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మార్గ నిర్దేశనంలో తన పర్యవేక్షణలో ఈ చారిత్రక నిర్మాణాలు జరగడం తన అదృష్టం అన్నారు. ఈ గొప్ప నిర్మాణాల్లో తనకు భాగస్వామ్యం కల్పించిన కేసీఆర్ గారికి ధన్యవాదాలు తెలిపారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి కేసీఆర్ ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని మంత్రి స్పష్టం చేశారు. ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మాయావతి కూడా అణగారిన వర్గాల ప్రజల కోసం చేయని సంక్షేమ కార్యక్రమాలు నేడు కేసీఆర్ తెలంగాణలో చేస్తున్నారని వెల్లడించారు. మంత్రి వెంట నివాళులు అర్పించిన వారిలో ఎమ్మెల్సీ రాజేశ్వర్ రావు, స్థానిక ప్రజాప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు పలువురు ఉన్నారు.

# తిరుమలలో ఘనంగా చక్రతీర్థ ముక్కోటి



తిరుపతి, డిసెంబర్ 6: తిరుమలలో చక్రతీర్థ ముక్కోటి ఘనంగా జరిగింది. ప్రతి ఏడాదీ కార్తీక మాసంలో చక్రతీర్థ ముక్కోటి నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. శ్రీవారి ఆలయ అర్చకులు, పరిచారకులు, భక్తులు ఉదయం మంగళవాయిద్యాల నడుమ ఆలయం నుండి ఊరేగింపుగా చక్రతీర్థానికి చేరుకున్నారు. అక్కడ శ్రీ చక్రత్తాళ్వారుకు, నరసింహస్వామివారికి, ఆంజనేయస్వామివారికి అభిషేకం, పుష్పాలంకారం మరియు హారతి చేపట్టారు. హారతి అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. స్కంద పురాణం ప్రకారం పద్మనాభ మహర్షి అనే యోగి చక్రతీర్థంలో 12 సంవత్సరాలు తపస్సు చేశాడు. అందుకు సంతసించి శంఖు, చక్ర, గదా భూషితుడైన శ్రీ మహావిష్ణువు ఆతనికి ప్రత్యక్షమై కల్పాంతం వరకు తనకు పూజలు చేయాలని చెప్పి అంతర్థానమయ్యాడు. పద్మనాభ మహర్షి స్వామి ఆజ్ఞానుసారం చక్రతీర్థంలో తపస్సు చేశాడు. అయితే ఒకనాడు ఓ రాక్షసుడు అతనిని భక్షించడానికి రాగా మహర్షి తిరిగి స్వామివారిని ప్రార్థించాడు. అప్పుడు స్వామి తన చక్రాయుధాన్ని పంపించి ఆ రాక్షసుని సంహరించాడు. అటు తరువాత ఆ మహర్షి శ్రీ సుదర్శన చక్రాన్ని ఆ ప్రాంతంలోనే ఉండి భక్తులకు రక్షణ కల్పించాల్సిందిగా స్వామివారిని కోరాడు. భక్తవల్లభుడైన స్వామివారు తన సుదర్శన చక్రాన్ని ఆ ప్రాంతంలోనే ఉండేలా ఆజ్ఞాపించడంతో ఈ తీర్థం చక్రతీర్థంగా ప్రసిద్ధిగాంచింది. వరాహ పురాణ నేపథ్యంలో తిరుమలలోని శేషగిరులలో వెలసివున్న 66 కోట్ల తీర్థాలలో అత్యంత ముఖ్యమైనవిగా చెప్పబడే సప్త తీర్థాలలో చక్ర తీర్థం ప్రముఖ తీర్థంగా చెప్పబడింది.

# దృష్టి లోపాలను నివారించేందుకే కంటి వెలుగు : మంత్రి హరీశ్‌రావు



జగిత్యాల, డిసెంబర్ 6: రాష్ట్రంలో దృష్టి లోపంతో బాధపడుతున్న వారి లోపాలను నివారించేందుకే కంటి వెలుగు కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు స్పష్టం చేశారు. కంటి వెలుగు కార్యక్రమం అమలు ప్రణాళికపై రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, జిల్లా వైద్యాధికారులతో జగిత్యాల కలెక్టరేట్ నుండి మంత్రి హరీశ్‌రావు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో వైద్యారోగ్య శాఖ కమిషనర్ శ్వేత, పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ శ్రీనివాస్, జిల్లా అదనపు కలెక్టర్ మందా మకరంద్ ప్రత్యక్షంగా పాల్గొన్నారు. హైదరాబాద్ నుంచి వైద్యారోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి రిజ్వి హాజరయ్యారు.

ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ.. కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతుందన్నారు. కంటి వెలుగు-2 కార్యక్రమాన్ని అధికారులు సీరియస్‌గా తీసుకోవాలని సూచించారు. జిల్లాల్లో కంటి వెలుగు రెండో విడత కార్యక్రమాన్ని ప్రభావవంతంగా నిర్వహించేందుకు సూక్ష్మ స్థాయి ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. వచ్చే జనవరి 18న రాష్ట్ర ప్రభుత్వం కంటి వెలుగు -2 కార్యక్రమాన్ని ప్రారంభిస్తుందన్నారు.

మొదటి విడత కంటి వెలుగు కార్యక్రమం 8 నెలల పాటు నిర్వహించామని హరీశ్‌రావు తెలిపారు. రెండో విడత కంటి వెలుగు కార్యక్రమం వంద వర్కింగ్ డేస్‌లలో పూర్తి చేయాలన్నారు. కంటి వెలుగు-2 కార్యక్రమంలో గతం కంటే టీమ్‌లు పెంచాం. 1500 టీమ్‌లను ఏర్పాటు చేస్తున్నాం. మున్సిపల్, పంచాయితీరాజ్ అధికారులతో చర్చించి వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ప్లాన్ చేసుకోవాలి. కంటి వెలుగు -2 కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులను క్రియాశీలక భాగస్వామ్యం చేయాలి. జిల్లాల్లో మైక్రో ప్లానింగ్ పూర్తి అయిన తర్వాత జిల్లా ఇంఛార్జి మంత్రి, స్థానిక ప్రజాప్రతినిధులతో జిల్లా వారీగా మీటింగ్ ఏర్పాటు చేయాలి. ఏ రోజు ఎక్కడ క్యాంపు నిర్వహించాలో పకడ్బందీ కార్యాచరణ సిద్ధం చేయాలి. తెలంగాణలో ఈ కార్యక్రమం క్రింద 3 కోట్ల మందిని స్క్రీన్ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు.

ప్రపంచంలోనే అతి పెద్ద కమ్యూనిటీ స్క్రీనింగ్ కంటి వెలుగు కార్యక్రమం అని హరీశ్‌రావు పేర్కొన్నారు. జిల్లాలో 5 శాతం బఫర్ టీమ్ ( అడ్వాన్స్ టీమ్) లు పెట్టుకోవాలి. 960 వైద్యులను వారం రోజుల్లోగా కొత్తగా నియమాకాలు చేస్తున్నాం. రెగ్యులర్ వైద్య ఆరోగ్య శాఖ కార్యకలాపాల కు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. మండల, జిల్లా, పురపాలక సంఘం సమావేశాల్లో కంటి వెలుగుపై చర్చించి ప్రజా ప్రతినిధులకు ఏమైనా సందేహాలు ఉంటే నివృత్తి చేయాలన్నారు. రూ. 200 కోట్లు నిధులను ఈ కార్యక్రమానికి ప్రభుత్వం మంజూరు చేసింది. దృష్టి లోపాలతో బాధపడే వారికి కంటి అద్దాలు పంపిణీ చేయాలి. గ్రామ, మండల , జిల్లా స్థాయిలో కంటి వెలుగు -2 కార్యక్రమంపై విస్తృత ప్రచారం నిర్వహించాలని హరీశ్‌రావు సూచించారు.

# దేశ వ్యాప్తంగా దళిత బంధు అమలు చేయాలి.. మోదీకి పిడమర్తి రవి డిమాండ్

హైదరాబాద్, డిసెంబర్ 6: అట్టడుగు వర్గాలు అభివృద్ధి చెందినప్పుడే నిజమైన దేశ అభివృద్ధి జరిగినట్లు అని భావించి ముఖ్యమంత్రి కేసీఆర్ దళితబంధు కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి పేర్కొన్నారు. దేశంలోని దళితుల ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా దేశ వ్యాప్తంగా దళిత బంధు పథకాన్ని అమలు చేయాలని ప్రధాని మోదీని రవి డిమాండ్ చేశారు.

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 66వ వర్ధంతిని పురస్కరించుకొని ట్యాంక్ బండ్ వద్ద ఆయన విగ్రహానికి పిడమర్తి రవి నివాళులర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. అట్టడుగు వర్గాల అభివృద్ధే ధ్యేయంగా కేసీఆర్ పాలన సాగుతుందన్నారు. హైదరాబాద్ నడిబొడ్డున 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి భారత రాజ్యాంగ స్ఫూర్తిని, దళిత, బహుజన ఆత్మగౌరవాన్ని సీఎం కేసీఆర్ నింగికి ఎగరేసారని తెలిపారు.

అదే విధంగా తెలంగాణ నూతన సచివాలయానికి అంబేద్కర్ పేరును సీఎం కేసీఆర్ నామకరణం చేసి నిజమైన నివాళులర్పించారని పేర్కొన్నారు. ప్రధాని మోదీ స్వరాష్ట్రం అయినా గుజరాత్‌లో దళితులతో పాటు అన్ని వర్గాలలోని పేదలు ఆకలి కేకలతో అలమటిస్తున్నారని గుర్తు చేశారు. దేశంలోని బీజేపీ పాలిత రాష్ట్రాల్లో పేదరికం నెలకొందన్నారు. కానీ తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాలను ఆదుకుంటూ, పేదరికాన్ని రూపుమాపుతున్నారని రవి స్పష్టం చేశారు. అన్ని వర్గాలను ఆర్థికంగా బలోపేతం చేస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు పిడమర్తి రవి.

## సీఎం కేసీఆర్ పాలన దేశానికే దిక్సూచి : మంత్రి సత్యవతి రాథోడ్



మహబూబాబాద్, డిసెంబర్ 6 (నేటినిజం ప్రతినిధి): అంబేద్కర్ ఆశయాలను అమలు చేస్తూ, అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా దేశానికే దిక్సూచిగా ముఖ్యమంత్రి కేసీఆర్ పాలన కొనసాగుతుందని రాష్ట్ర గిరిజన సంక్షేమ, స్త్రీ ,శిశు సంక్షేమ శాఖల మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

ఆమె మాట్లాడుతూ అంబేద్కర్ ఆలోచనలు అత్యంత ఆదర్శనీయమని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో ఆయన ఆశయాలను అమలు చేస్తూ నిజమైన అంబేద్కర్ వాదిగా రాష్ట్రంలో పాలన చేస్తున్నారన్నారని కొనియాడారు. రాష్ట్రంలోని నూతన సచివాలయానికి 'డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం' గా అని పేరు పెట్టి దళితులపై ఉన్న ప్రేమను మరోసారి చాటిచెప్పారని వెల్లడించారు.

దేశంలోనే అతిపెద్దదైన 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని రాష్ట్ర రాజధానిలో త్వరలో ప్రారంభించుకో బోతున్నామని వివరించారు. అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్ షిప్ పేరిట విదేశాల్లో చదివే వారికి 20 లక్షల రూపాయల స్కాలర్ షిప్ అందిస్తున్నారని స్పష్టం చేశారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో గిరిజన సంక్షేమ శాఖ తరపున స్టడీ సెంటర్ ను ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ కుమారి అంగోత్ బిందు, సంజీవ , కిషన్,ఆర్డీవో కొమురయ్య, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## చెరుకు బకాయిలను వెంటనే చెల్లించాలి - జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్

**- చెరుకు బిల్లుల చెల్లింపులో జాప్యం జరగరాదు**
**-చెరకు రైతులకు నష్టం కలగకూడదు**
**-14 రోజులలోపు బిల్లులు చెల్లించాలి**



సంగారెడ్డి, డిసెంబర్, 6 (నేటి నిజం ప్రతినిధి): ప్రభుత్వం చెరుకు రైతుల సంక్షేమానికి అన్ని రకాల చర్యలు చేపడుతుందని, జిల్లాలో చెరుకు రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ నష్టపోకూడదని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ పేర్కొన్నారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్ లో అదనపు కలెక్టర్ వీరారెడ్డి, జహీరాబాద్ సి డి సి చైర్మన్ ఉమాకాంత్ పాటిల్ లతో కలిసి ట్రైడెంట్ చెక్కర ఫ్యాక్టరీ యాజమాన్య ప్రతినిధులు,చెరుకు రైతు ప్రతినిధులతో చెరుకు బిల్లుల చెల్లింపుల పై చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు ఏ విధంగాను నష్టపోరాదని, సంబంధిత ఫ్యాక్టరీ యాజమాన్యం చెరుకు బిల్లుల చెల్లింపులలో జాప్యం చేయరాదని తెలిపారు. ట్రైడెంట్ చెక్కర ఫ్యాక్టరీ యాజమాన్యం చెరుకు గానుగాడిస్తూ, రైతులకు చెరుకు బిల్లులు చెల్లించడంలో జాప్యం చేయడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. చెరుకు బిల్లులు నిర్ణీత సమయంలో గా చెల్లించ నట్లైతే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. చక్కెర అమ్మకాల ద్వారా వచ్చిన మొత్తాన్ని కేవలం రైతుల చెరుకు బిల్లుల చెల్లింపుకు వినియోగించాలని స్పష్టం చేశారు. కర్మాగార యాజమాన్యం పూర్తి బాధ్యతతో చెల్లింపులు చేయాలన్నారు. యాజమాన్యం మొదటి విడతగా రూ. 3.84 కోట్లు చెల్లించామని, మిగతా బిల్లులు సకాలంలో చెల్లిస్తామని కలెక్టర్ కు హామీ ఇచ్చారు. చెరుకు గానుగ సక్రమంగా జరిగేలా, రైతులకు నిబంధనల మేరకు నిర్ణీత సమయంలోగా బిల్లులు చెల్లించేలా చర్యలు చేపట్టాలని అసిస్టెంట్ కేన్ కమిషనర్ కు కలెక్టర్ సూచించారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వీరారెడ్డి, జహీరాబాద్ సిడి సి ఛైర్మన్ ఉమాకాంత్ పాటిల్, ట్రై డెంట్ ఫ్యాక్టరీ యాజమాన్య ప్రతినిధులు ప్రదీప్ ఖీడ్, సత్యనారాయణ రెడ్డి, చెరుకు రైతు ప్రతినిధులు శంకర్ రెడ్డి, నర్సింలు, సహాయ చెరుకు కమిషనర్ రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలలో 8న పౌర్ణమి గరుడసేవ

తిరుపతి, డిసెంబర్ 6: కార్తీక పౌర్ణమి సందర్భంగా ఈనెల 8న పౌర్ణమి గరుడసేవను తిరుమలలో ఘనంగా నిర్వహించ నున్నట్లు అధికారులు తెలిపారు. రాత్రి 7 నుంచి 9 గంటల వరకు సర్వాలంకార భూషితుడైన శ్రీమలయప్ప స్వామివారిని గరుడునిపై తిరుమాడ వీధులలో విహరిస్తూ భక్తులకు దర్శనమిస్తారని వివరించారు. ఈనెల 7 న తిరుమల శ్రీవారి ఆలయంలో సాలకట్ల కార్తీక పర్వదీపోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.

కార్తీక పౌర్ణమినాడు శ్రీవారికి సాయంకాల కైంకర్యాలు, నివేదనలు పూర్తి అయిన తరువాత ఈ దీపోత్సవం నిర్వహిస్తారన్నారు. ఈ సందర్భంగా సాయంత్రం 5 నుండి 8 గంటల వరకు నేతి వత్తులతో దీపాలను వెలిగించి ఛత్రచామర, మంగళవాయిద్యాలతో ఊరేగింపుగా విమాన ప్రదక్షిణం చేస్తూ, ఆనందనిలయంలో శ్రీవారికి హారతి ఇస్తారన్నారు. ఆతర్వాత వరుసగా గర్భాలయంలో అఖండం, కులశేఖరపడి, రాములవారిమేడ, ద్వారపాలకులు, గరుడాళ్వారు ఆలయంలో దీపాలను ఏర్పాటు చేయనున్నామని వివరించారు.

వరదరాజస్వామి సన్నిధి, వకుళమాత, బంగారుబావి, రంగనాయక మండపం, మహాద్వారం, బేడి ఆంజనేయస్వామి, శ్రీవరాహస్వామి ఆలయం, స్వామి పుష్కరిణి తదితర ప్రాంతాల్లో దీపాలను ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. ఈ సందర్భంగా శ్రీవారి ఆలయంలో సహస్రదీపాలంకరణ సేవను రద్దు చేసినట్లు పేర్కొన్నారు.

## కోట్లాది రూపాయల నిధులతో మౌలిక వసతులు

హైదరాబాద్, డిసెంబర్ 6: జల్‌పల్లి మున్సిపల్ పరిధిలో కోట్లాది రూపాయల నిధులతో వివిధ అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు మున్సిపల్ ఛైర్మన్ అబ్దుల్లా సాది, కమిషనర్ వసంత తెలిపారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ వార్డుల్లో అభివృద్ధి పనులు చేపట్టేందుకు ఎల్ఆర్ఎస్, ఎంజీఎఫ్ గ్రాంట్స్, ఇతర నిధుల నుంచి డ్రైనేజీ, సీసీ రోడ్డు తదితర అభివృద్ధి పనులకు రూ. 2.84కోట్లతో కౌన్సిల్ సమావేశంలో ఆమోదం తెలిపారు. కొంత మంది కౌన్సిలర్లు తమ వార్డుల్లో నెలకొన్న ప్రధాన సమస్యలను లేవనెత్తారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ.. ప్రస్తుతం కోట్లాది రూపాయలతో మున్సిపల్ పరిధిలో నీటి వసతుల కోసం, రోడ్లు, డ్రైనేజీ, ఔట్‌లెట్ సమస్యలను, మార్కెట్ల అభివృద్ధి తదితర పనులకు నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తున్నామన్నారు.

ఇటీవలే రూ. 2కోట్లతో జల్‌పల్లి కమాన్ రహదారి విస్తరణ అభివృద్ధి పనులు జోరుగా సాగుతున్నాయన్నారు. రూ. 10కోట్ల వ్యయంతో డ్రీమ్‌సిటీ, మెట్రోసిటీ తదితర కాలనీల్లో ముంపు సమస్య పరిష్కారం కోసం బాక్స్ డ్రైన్ పనులు చివరిదశకు చేరుకున్నాయన్నారు. అదే విధంగా రూ. 14కోట్ల వ్యయంతో క్యూబా కాలనీ నుంచి మినార్ కాలనీ, అలీనగర్, ఎర్రకుంట మీదుగా బాక్స్ డ్రైన్ అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు.

# 5వ దఫా 'యూరోపియన్ యూనియన్-ఇండియా కాంపిటీషన్ వీక్' 2022 ప్రారంభం

న్యూఢిల్లీ, డిసెంబర్ 6: 5వ దఫా 'యూరోపియన్ యూనియన్-ఇండియా కాంపిటీషన్ వీక్' ఇవాళ కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) ప్రధాన కార్యాలయంలో ప్రారంభమైంది. సీసీఐ తాత్కాలిక ఛైర్ పర్సన్ డా.సంగీత వర్మ, ఈయూ ప్రతినిధి బృందానికి భారత్ ఉ భూటాన్‌లో ఉప అధిపతిగా ఉన్న మిస్టర్ సెప్పో నూర్మి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. పోటీ వారోత్సవాన్ని డిసెంబర్ 5-7 తేదీల్లో నిర్వహిస్తున్నారు.

సీసీఐ అధికారుల సామర్థ్యాన్ని పెంపొందించే పోటీ వారోత్సవం ఔచిత్యాన్ని సీసీఐ ఛైర్ పర్సన్ ప్రశంసించారు. 2013 నవంబర్‌లో కుదిరిన అవగాహన ఒప్పందం ప్రకారం సీసీఐ- యూరోపియన్ కమిషన్‌కు చెందిన 'డైరెక్టరేట్ జనరల్ ఫర్ కాంపిటీషన్' మధ్య కొనసాగుతున్న సహకారాన్ని కూడా ప్రముఖంగా ప్రస్తావించారు. ఈయూ, భారత్‌కు చెందిన అధికారులు, నిపుణుల మధ్య చర్చలకు, ఉత్తమ విధానాల మార్పిడికి ఈ సాంకేతికత సహకార కార్యక్రమం వేదికగా నిలుస్తుందని అన్నారు. అజెండాలోని అంశాలు ప్రస్తుత కాలానికి సరిపోయేవి, ప్రాముఖ్యత కలిగినవేగాక, భవిష్యత్తుకు సంబంధించినవి కూడా అని చెప్పారు.

వేగంగా మారుతున్న, అభివృద్ధి చెందుతున్న డిజిటలీకరణ కారణంగా పోటీ చట్టాన్ని అమలు చేసే అధికారులకు కొత్త నవాళ్లు ఎదురవుతుండడం, పోటీ నియంత్రణకు సంబంధించిన సాంప్రదాయ పరిమితులు ప్రశ్నార్థకంగా నిలుస్తున్న నేపథ్యంలో, ఇప్పటికే ఉన్న విధానాలను ఎలా వర్తింపజేయాలి, కొత్త వాటిని ఎలా రూపొందించాలన్న అంశాల మీద కొత్త వైఖరిని పోటీ నియంత్రణ సంస్థలు అభివృద్ధి చేయవలసిన అవసరాన్ని డా.వర్మ ప్రస్తావించారు. డిజిటల్ నిబంధనలను రూపొందించడంలో, అమలు చేయడంలో ఈయూ నిపుణులు ప్రస్తావించిన అభిప్రాయాలు ఆకర్షణీయమైన చర్చలకు దారి తీస్తాయని డా.వర్మ అన్నారు.

ఈయూ ప్రతినిధి బృందం ఉప అధిపతి మిస్టర్ నూర్మి కూడా ఈ కార్యక్రమంలో మాట్లాడారు. 1960ల ప్రారంభంలో ఉన్న భారత్-ఈయూ సంబంధాలను ఆయన గుర్తు చేశారు. ప్రస్తుత భారత్-ఈయూ పోటీ వారోత్సవం అజెండాలో ఉన్న డిజిటల్ ఆర్థిక వ్యవస్థ/మార్కెట్లకు యాంటీట్రస్ట్ చట్టాలను వర్తింపజేయడంలో అనుభవాలు, ఈయూ డిజిటల్ మార్కెట్ల చట్టం, పరిశోధన 'హబ్-అండ్-స్పోక్' ఒప్పందాలు, పోటీ చట్టం ఉ స్థిరమైన సహకారం వంటి అంశాల మీద ఈయూ నిపుణుల అభిప్రాయాలను తీసుకోవడం సమయానుకూలంగా ఉంటుందని చెప్పారు. డిజిటల్, సాంకేతికత మార్కెట్లలో యాంటీట్రస్ట్ చట్టం అమలుకు సంబంధించిన సవాళ్లకు సమాధానాలను కనుగొనేందుకు తాము ప్రయత్నిస్తున్న నేపథ్యంలో, రెండు కీలక ఆర్థిక వ్యవస్థల నుంచి అభిప్రాయాలను పంచుకోవడానికి ఒక వేదికను 5వ దఫా 'ఇండియా-ఈయూ కాంపిటీషన్ వీక్' అందిస్తుందని, డిజిటల్ మార్కెట్ చట్టం అమలులో నియంత్రణ సంస్థలు ఎలా వ్యవహరించాలన్న విషయం మీద చర్చించడానికి అవకాశాన్ని అందిస్తుందని అన్నారు. పోటీ చట్టం వారోత్సవం సందర్భంగా ఈయూ ప్రతినిధి బృందం ఉప అధిపతి, సీసీఐ ఛైర్ పర్సన్, కార్యదర్శి సెక్రటరీ, ఇతర అధికారుల మధ్య ఒక చిన్న సమావేశం కూడా జరిగింది.

# ఆర్మూర్ ఆస్పత్రిలో మంత్రి హరీష్ రావు ఆకస్మిక తనిఖీ- ప్రతీ వార్డుకెళ్లి వైద్య సేవలపై ఆరా..



నిజామాబాద్, డిసెంబర్ 6: రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు మంగళవారం ఆర్మూర్ ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. హాస్పిటల్ నిర్వహణ, పారిశుద్ధ్యం వంటి పనుల గురించి ఆరా తీశారు. చికిత్స పొందుతున్న పేషెంట్లను, ముఖ్యంగా గర్భిణీ స్త్రీలతో మంత్రి మాట్లాడి ఆసుపత్రిలో అందిస్తున్న డైట్ ప్లాన్ గురించి అడిగి తెలుసుకున్నారు. మూడు పూటలా భోజనం అందిస్తున్నారా? లేదా? అనే విషయాలను వాకబు చేశారు. రోగులకు తగినటువంటి పోషికాహారం అందించాలని డాక్టర్లకు సూచించారు. ఆసుపత్రిలో ఫార్మసీ లాబ్ సౌకర్యాలు గురించి తెలుసుకున్న మంత్రి హైఎండ్ అల్ట్రా సౌండ్ మెషిన్ ఉన్నప్పటికీ టిఫా(టార్గెటెడ్ ఇమేజింగ్ ఫర్ ఫ్యూటల్ ఎనామిలీస్) స్కానింగ్ మెషిన్ అందుబాటులో లేదని చెప్పగా వెంటనే టిఫా స్కాన్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా కిడ్నీ సంబంధిత పేషెంట్లు డయాలసిస్ సౌకర్యం లేనందువలన నిజామా బాద్‌కి వెళ్లాల్సి వస్తుందని ఎమ్మెల్యే జీవన్ రెడ్డి మంత్రి దృష్టికి తీసుకుని వచ్చారు. దీంతో మంత్రి వెంటనే స్పందించి 10 రోజుల్లో ఏరియా హాస్పిటల్‌లో డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. సాధ్యమైనంతవరకు నార్మల్ డెలివరీలనే చేయాలని మంత్రి వైద్య సిబ్బందికి సూచించారు. మంత్రి వెంట పీయూసీ చైర్మన్, ఆర్మూర్ ఎమ్మెల్యే, టీఆర్ ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు ఆశన్నగారి జీవన్ రెడ్డి, వైద్య, ఆరోగ్య శాఖతోపాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు ఉన్నారు. ఆర్మూర్ వంద పడకల ఆస్పత్రిగా అప్ గ్రేడ్ అయిన తరువాత తొలిసారి సందర్శనకు వచ్చిన హెల్త్ మినిస్టర్ హరీష్ రావు ప్రతీ వార్డుకెళ్లి రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. మీపట్ల డాక్టర్లు, సిబ్బంది ప్రవర్తన ఎలా ఉంటున్నదని మంత్రి అడగగా మమ్మల్ని బాగా చూసుకుంటున్నారని పలువురు రోగులు చెప్పారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్ రావు డాక్టర్లు, వైద్య సిబ్బందితో సమీక్ష చేసి ఆసుపత్రికి కావాల్సిన తక్షణ సౌకర్యాల పై చర్చించారు. ఆర్మూర్ దవాఖాన నిర్వహణ అద్భుతంగా ఉందని మంత్రి కితాబు ఇచ్చారు. స్థానిక ఎమ్మెల్యే జీవన్ రెడ్డి చొరవ వల్లే ఆర్మూర్ వంద పడకల ఆసుపత్రిగా అప్ గ్రేడ్ అయ్యిందన్నారు. జీవన్ రెడ్డి ఆర్మూర్ ఆసుపత్రికే తొలి ప్రాధాన్యత ఇస్తూ అత్యాధునిక సాంకేతిక వైద్య సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తున్నారని మంత్రి హరీష్ రావు పేర్కొంటూ ఫలితంగా ఆర్మూర్ నియోజకవర్గంలో అత్యాధునిక వైద్యం గ్రామగ్రామానికి చేరువైందన్నారు. ఆర్మూర్ ఆసుపత్రిలో మందుల కొరత లేదని, బయట ప్రయివేట్ దుకాణాలకెళ్లి మందులు కొనాల్సిన పరిస్థితి లేదని ఆయన చెప్పారు. అతి త్వరలో ఈ ఆసుపత్రిలో కేడర్ స్ట్రెన్త్ పెంచుతామని అన్ని విభాగాల్లో డాక్టర్లు, వైద్య సిబ్బంది ఖాళీలు భర్తీ చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధను దృష్టిలో పెట్టుకొని ఈ ఆసుపత్రిలో మరిన్ని అత్యాధునిక వైద్య సౌకర్యాలు పెంచుతామని, రోగులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురవ్వకుండా సకల వసతులు కల్పిస్తామని హరీష్ రావు ప్రకటించారు.

# సెల్‌ఫోన్లకు దూరంగా ఉండండి.. చదువుపై దృష్టి సారించండి..




వరంగల్, డిసెంబర్ 6: ప్రభుత్వ ఉద్యోగ నోటిఫికేషన్లు వెలువడుతున్న తరుణంలో ప్రతి అభ్యర్థి సెల్‌ఫోన్లకు దూరంగా ఉంటూ, చదువుపై దృష్టి సారించాలని రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సూచించారు. వివిధ పోటీ పరీక్షలకు ప్రిపేరవుతున్న అభ్యర్థులను దృష్టిలో ఉంచుకొని వరంగల్ ఈస్ట్ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ ఏర్పాటు చేసిన కోచింగ్ సెంటర్‌ను మంత్రి దయాకర్ రావు ఇవాళ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి దయాకర్ రావు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ తన తండ్రి పేరిట ఏర్పాటు చేసిన ఎన్ఎన్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో కోచింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. కేటీఆర్ ఆదేశాల మేరకు వాళ్ల నాన్న పేరు మీద ట్రస్ట్ పెట్టి ఈ పని చేస్తున్నందుకు అభినందిస్తున్నానని పేర్కొన్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం 2 లక్షల 25 వేల ప్రభుత్వ ఉద్యోగాలను కల్పించిందన్నారు. ప్రయివేటు రంగంలోనూ 17 లక్షల ఉద్యోగాలు కల్పించినట్లు గుర్తు చేశారు. కోచింగ్ తీసుకుంటున్న మీరంతా.. ప్రభుత్వ ఉద్యోగం సాధించాలని ఆ భగవంతుడిని మనసారా కోరుకుంటున్నానని తెలిపారు. స్మార్ట్‌ఫోన్లకు దూరంగా ఉండి, పట్టుదలతో చదివి ప్రభుత్వం ఉద్యోగం సాధించాలని చెప్పారు. మీకు ఉద్యోగం వస్తే మీ తల్లిదండ్రులు ఎంతో సంతోషిస్తారని పేర్కొన్నారు. అయితే పరీక్ష రాసిన వారంతా సెలెక్ట్ కాకపోవచ్చు.. కానీ ఈ నాలెడ్జ్ ఎక్కడో ఒక చోట ఉపయోగపడుతుందన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు రాని పక్షంలో ప్రయివేటు రంగంలో ఉద్యోగాలు ఇప్పించే ప్రయత్నం చేస్తానని దయాకర్ రావు స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో ట్రస్టు చైర్‌పర్సన్ వాణీ దేవి, స్థానిక కార్పొరేటర్ గందే కల్పన నవీన్, కార్పొరేటర్లు దిడ్డి కుమార స్వామి, గుండేటి నరేందర్, మసూద్, రమేష్ బాబు, సురేష్ జోషి, మస్కుమల్ల అరుణ, కావేటి కవిత, పోషాల పద్మ, వెల్పుకొండ సువర్ణ, చింతాకుల అనిల్, వోని భాస్కర్, వోని స్వర్ణ లత, వస్కుల బాబు, మరుపల్లి రావు, బైరబోయిన దామోదర్, సోమిశెట్టి ప్రవీణ్, ప్రొఫెసర్ జయశంకర్ కోచింగ్ సెంటర్ సత్యనారాయణ చారి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు స్థలంను తానా బృందం పరిశీలన



ఖమ్మం, డిసెంబర్ 6 :(నేటినిజం ప్రతినిధి): ఖమ్మం లాకరం ట్యాంక్ బండ్ చెరువు మధ్యలో నిర్మించ తలపెట్టిన మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహం ఎర్పాటు స్థలంను తెలుగు అసోసియేషన్ అఫ్ నార్త్ అమెరికా (తానా) బృందం పరిశీలించారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. తానా అధ్యక్షుడు అంజయ్య చౌదరి, కాబోయే అధ్యక్షుడు శృంగవరపు నిరంజన్, ట్రస్టీ విశ్వనాథ, కమ్మ సంఘం నగర అధ్యక్షుడు వల్లభనేని రామారావు, సెక్రటరీ సరిపుడి సతీష్, బోర్డు మెంబర్ సామినేని రవి, కార్పొరేటర్లు కర్నాటి కృష్ణ, కొత్తపల్లి నీరజ, మాజీ డిప్యూటీ మేయర్ బత్తుల మురళి, పైడిపల్లి సత్య నారాయణ, దొడ్డా రవి, చిరుమామిళ్ళ నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## అంబేద్కర్ ఆలోచనలు అమలు చేస్తున్న కేసీఆర్ : మంత్రి జగదీశ్‌రెడ్డి



నల్గొండ, డిసెంబర్ 6: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్ఫూర్తి, ఆలోచనలను, ఆశయాలను అమలు చేస్తున్న నాయకుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జి.జగదీశ్ రెడ్డి అన్నారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నల్గొండ పట్టణంలోని మర్రిగూడ బైపాస్ వద్ద ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశానికి అద్భుతమైన రాజ్యాంగాన్ని అందించిన గొప్ప మేధావి అంబేద్కరని ప్రశంసించారు. అన్నివర్గాల ప్రజల ఐక్యత, హక్కులకు నిదర్శనం అంబేద్కర్ రాసిన రాజ్యాంగం అన్నారు. ప్రజలంతా ఆర్థికంగా,సామాజిక పరంగా సమానత్వం సాధించడమే అంబేద్కర్ లక్ష్యమని అన్నారు. ఆయన స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలని ఆయన సూచించారు.

జడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి, నల్గొండ శాసన సభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి, గ్రంథాలయ ఛైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ యం. సైది రెడ్డి, వైస్ ఛైర్మన్ అబ్బ గోని రమేశ్, మున్సిపల్ కమిషనర్ కె.వి. రమణా చారి తదితరులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించిన వారిలో ఉన్నారు.

## గుజరాత్‌లో ఎగ్జిట్ పోల్స్ లెక్క తప్పుతుంది.. 100 స్థానాల్లో ఆప్‌దే విజయం: కేజ్రీవాల్

న్యూఢిల్లీ, డిసెంబర్ 6: : గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో ఆమ్ ఆద్మీ పార్టీ ఎనిమిది స్థానాలకు పరిమితం అవుతుందని ఎగ్జిట్ పోల్స్ స్పష్టంచేశాయి. దీనిపై ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆప్ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్ స్పందించారు. గుజరాత్ ఎన్నికల విషయంలో ఎగ్జిట్ పోల్స్ లెక్క తప్పుతుందని కేజ్రీవాల్ వ్యాఖ్యానించారు. అక్కడ తాము దాదాపు 100 స్థానాలు గెలుస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

మొత్తం 182 నియోజకవర్గాలున్న గుజరాత్ అసెంబ్లీలో మెజారిటీ స్థానాలను బీజేపీ గెలుచుకుని మళ్లీ అధికారంలోకి వస్తుందని, కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు 38 స్థానాలు గెలిచే అవకాశం ఉన్నదని, ఆప్ మాత్రం సింగిల్ డిజిట్‌కే పరిమితం అవుతుందని, ఆ పార్టీ కేవలం 8 స్థానాల్లో మాత్రమే గెలిచే చాన్స్ ఉందని ఎగ్జిట్ పోల్స్ సర్వేలు వెల్లడించాయి.

## శంషాబాద్ విమానాశ్రయంలో వాలిన భారీ 'తిమింగలం..'!

న్యూఢిల్లీ, డిసెంబర్ 6: రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో భారీ 'తిమింగలం' వాలింది. ఒకరోజంతా అక్కడే సేదతీరి.. తిరిగి సోమవారం రాత్రి రెక్కలు కట్టుకుని రివ్వున ఎగిరిపోయింది. ఎయిర్‌పోర్టులో తిమింగలం వాలడం ఏంటి..? ఎగిరిపోవడం ఏంటి..? అని అనుకుంటున్నారు కదూ..! ఏమీ లేదండీ. విమానాశ్రయంలో వాలింది నిజమైన తిమింగలం కాదు. తిమింగలాన్ని పోలిన ప్రపంచంలోనే అతిపెద్ద కార్గో విమానాల్లో ఒకటైన ఎయిర్ బస్ బెలూగా. దుబాయ్‌లోని అల్ మక్‌తుమ్ విమానాశ్రయం నుంచి థాయ్‌లాండ్‌లోని పట్టాయా ఎయిర్‌పోర్టుకు వెళ్తూ మార్గం మధ్యలో ఇంధనం నింపుకునేందుకు ఆదివారం రాత్రి శంషాబాద్‌లో ల్యాండ్ అయింది. ఒకరోజంతా ఇక్కడే ఉన్న ఈ తిమింగలం.. సోమవారం రాత్రి 7.20గంటల సమయంలో ఎగిరిపోయింది.

కాగా, విమాన ల్యాండింగ్, పార్కింగ్, టేకాఫ్ కోసం విమానాశ్రయ సిబ్బంది ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టులోని మౌలిక వసతుల సామర్థ్యం, సాంకేతికతను దృష్టిలో పెట్టుకొని ఎయిర్‌బస్ బెలూగా ఇక్కడ ల్యాండ్ అయిందని ఆర్‌జీఐఏ తెలిపింది. సరకు రవాణాకోసం ప్రపంచంలో అతిపెద్ద విమానం ఆంటోనోవ్ ఏఎన్ 225 శంషాబాద్ విమానాశ్రయానికి 2016లో వచ్చింది. రెండో అతిపెద్ద కార్గో విమానం ఎయిర్ బస్ బెలూగా తాజాగా ల్యాండైంది.

## డిసెంబర్ 7 నుండి 9 వరకు జిల్లా స్థాయి ఇన్స్ పైర్ విద్యా వైజ్ఞానిక ప్రదర్శన - జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్

సంగారెడ్డి, డిసెంబర్ 6(నేటినిజం ప్రతినిధి): జిల్లాలో ఈ నెల 7 నుండి 9 వరకు జిల్లా స్థాయి ఇన్స్ పైర్ విద్యా వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ మంగళవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ 7న మధ్యాహ్నం 2:00 గంటలకు సంగారెడ్డి, శాంతినగర్ లోని సెయింట్ ఆంథోని హైస్కూల్ లో ప్రారంభోత్సవ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. డిసెంబర్ 9న మధ్యాహ్నం 3:00 గంటలకు ముగింపు కార్యక్రమం, బహుమతి ప్రధానం ఉంటుందని పేర్కొన్నారు. ప్రారంభ, ముగింపు కార్యక్రమాల కు గౌ.ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖల, విద్యాశాఖ మంత్రులు, జెడ్పీ ఛైర్పర్సన్, మెదక్, జహీరాబాద్ లోక్ సభ సభ్యులు, జిల్లాలోని శాసన సభ్యులు, ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. మూడు రోజుల పాటు నిర్వహించు జిల్లా స్థాయి ఇన్స్ పైర్ విద్యా వైజ్ఞానిక ప్రదర్శనను ప్రజలు, విద్యార్థులు అధిక మొత్తంలో సందర్శించి విజయవంతం చేయాలని కోరారు.

## ఉద్యోగులను సాగనంపే పనిలో పెప్సికో..!

హైదరాబాద్, డిసెంబర్ 6: ప్రస్తుతం దిగ్గజ కంపెనీలన్నీ ఉద్యోగులను తగ్గించుకునే పనిలో పడ్డాయి. సోషల్ మీడియా దిగ్గజం ట్విట్టర్‌తో మొదలైన ఈ ట్రెండ్ మిగతా కంపెనీలకు పాకుతున్నది. ట్విట్టర్‌ను హస్తగతం చేసుకున్నత తర్వాత లే ఆఫ్స్ పేరుతో ఎలాన్ మస్క్ ఉద్యోగులను సాగనంపారు. ప్రస్తుతం అమెజాన్, ఫేస్‌బుక్‌తో పాటు పలు కంపెనీలు లే ఆఫ్‌ను ప్రకటిస్తున్నాయి. తాజాగా ఈ జాబితాలో పెప్సికో కంపెనీ చేరింది. కంపెనీ సైతం ఉద్యోగులను తొలగించే ప్రయత్నాల్లో ఉన్నది. వాల్ స్ట్రీట్ జనర్నల్ ప్రకారం.. పెప్సికో ఇంక్ న్యూయార్క్‌లోని ప్రధాన కార్యాలయంలోని స్నాక్ అండ్ బేవరేజెస్ యూనిట్ల నుంచి వంద మందికిపైగా ఉద్యోగులను తొలగించే యోచిస్తోంది. అయితే, ఈ విషయంపై ఇప్పటి వరకు ఉద్యోగుల తొలగింపుపై ఎలాంటి ప్రకటన చేయలేదు.

ఉద్యోగులకు పంపిన మెమోలో సంస్థను సరళీకృతం చేయడం ద్వారా మరింత సమర్థవంతంగా పని చేయవచ్చని కంపెనీ తెలిపినట్లు వాల్‌స్ట్రీట్ జనరల్ తెలిపింది. స్వచ్ఛంద పదవీ విరమణ కార్యక్రమాలతో పాటు స్నాక్స్ యూనిట్ ఇప్పటికే తొలగింపులు చేపట్టారని, దీంతోపాటు బేవరేజస్ బిజినెస్‌లో భారీగా కోతలుంటాయని పలువురు పేర్కొంటున్నారు. అనిశ్చితి వాతావరణం, ద్రవ్యోల్బణం నిలకడలేమితో పరిశ్రమలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయి. ఫలితంగా ఖర్చులను తగ్గించుకునేందుకు ప్రయత్నిస్తున్నాయి. దీంతో ఉద్యోగులను తొలగించే పనిలో పడ్డాయి. వార్నర్ బ్రదర్స్, డిస్కవరీ ఇంక్‌తో పాటు సీఎన్ఎస్ తదితర మీడియా దిగ్గజాలు ఉద్యోగుల సంఖ్యను తగ్గించుకుంటున్నాయి. ప్రస్తుతం అమెజాన్, ఆపిల్, మెటా ప్లాట్‌ఫామ్ ఇంక్ తదితర బడా టెక్ కంపెనీలు వేలాది మంది ఉద్యోగులను తొలగించుకుంటూ వెళ్తున్నాయి.

# జాతీయస్థాయి కరాటే పోటీల్లో సత్తా చాటిన జగిత్యాల విద్యార్థులు

## -6 బంగారు,3రజత,5 కాంస్య పథకాలు కైవసం




జగిత్యాల, డిసెంబర్ 6: నేటి నిజం ప్రతినిధి :హర్యానా రాష్ట్రం గుర్గావ్ లోని ఇన్ఫినిటీ బాడ్మింటన్ హాల్ లో ఈ నెల 1,2,3,4 తేదీలలో 4 రోజుల పాటు ఒకినావా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన 26 వ జాతీయ స్థాయి కరాటే పోటీలలో 22 రాష్ట్రాలకు చెందిన 1500 మంది క్రీడాకారులు పాల్గొన్న ఈ పోటీలలో జగిత్యాల ఒకినావా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ కి చెందిన 11 మంది క్రీడాకారులు పాల్గొని 14 పథకాలు సాధించారని జగిత్యాల జిల్లా స్పోర్ట్స్ కరాటే – డో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మద్దిపెల్లి శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు కటా మరియు కుమితే ( ఫైట్ ) సబ్ – జూనియర్, జూనియర్, క్యాడేట్, సీనియర్స్ విభాగాల్లో పాల్గొన్న జగిత్యాల క్రీడాకారులు జి.శృతి, ఎస్ చక్రి, వి ప్రేమ్ కుమార్, కె సాయి చరణ్, కె హర్షిత్ రెడ్డి లు బంగారు పథకాలు సాధించగా కె సాయి వరణ్ ,డి శ్రీజ,వి స్వేహర్షిత లు రజత పథకాలు జె సాయివిగ్నేష్,ఎస్ సుజన్, వి బాలాజీ, ఎస్ దేవర్ష లు కాంస్య పథకాలు సాధించినట్లు వివరించారు. పథకాలు సాధించిన క్రీడాకారులను ఒకినావా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ గ్రాండ్ మాస్టర్ ఎస్ శ్రీనివాసన్, తెలంగాణ డిప్యూటీ గ్రాండ్ మాస్టర్ కె వసంత్ కుమార్, చీఫ్ ఆఫీసియల్ కె మొండయ్య, జాతీయ స్థాయి కరాటే పోటీల ఆర్గనైజర్స్ ఆశిస్, దీపక్, కరాటే మాస్టర్ లు అనంతుల కాంతారావు,ఎం విక్రమ్,తిరుమల నరేష్,రావర్తి రాము, ఆముద సంతోష్,తదితరులు అభినందించారు.

# మహారాష్ట్ర-కర్ణాటక మధ్య సరిహద్దు ఉద్రిక్తత.. లారీలపై రాళ్లు రువ్విన ఆందోళనకారులు

న్యూఢిల్లీ, డిసెంబర్ 6: మహా రాష్ట్ర-కర్ణాటక రాష్ట్రాల మధ్య సరిహద్దు ప్రాంత వివాదం ఉద్రిక్తంగా మారింది. బెళగావిలో మంగళవారం మహారాష్ట్రకు చెందిన పలు వాహనాలను ముఖ్యంగా లారీలను నిలిపివేశారు. పలువురు ఆందోళనకారులు లారీలపైకి రాళ్లు రువ్వారు. ఓ లారీ అద్దాలను ధ్వంసం చేశారు. దాంతో సరిహద్దుల్లో ఉద్రిక్త వాతావరణం నెలకొన్నది. ఈ ఆందోళనలు బెలగావిలో కర్ణాటక రక్షణ వేదిక అనే సంస్థ ఆధ్వర్యంలో కొనసాగుతున్నాయి. ఆందోళనల నేపథ్యంలో మహారాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన సమన్వయ మంత్రులు చంద్రకాంత్ పాటిల్, శంభురాజ్ దేశాయ్ బెలగావి పర్యటనను రద్దు చేసుకున్నారు.

1960 లో భాషా ఆధారిత రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణలో భాగంగా మరాఠీ మెజారిటీ ప్రాంతాన్ని కన్నడ మెజారిటీ కర్ణాటకకు తప్పుగా ఇచ్చారని మహారాష్ట్ర వాదిస్తున్నది. బెలగావి ప్రాదేశికం ఈ వివాదానికి కేంద్రంగా ఉన్నది.

కర్ణాటక ఇటీవల మహారాష్ట్రలోని కొన్ని గ్రామాలపై తన వాదనను మరోసారి బయటకు తీసింది. దాంతో ఇరురాష్ట్రాల మధ్య సరిహద్దు ప్రాంతాల వివాదం పెద్దదిగా మారింది. ఈ రెండు రాష్ట్రాల్లో కూడా బీజేపీ అధికారంలో ఉన్నప్పటికీ తాజా దుమారం రేగుతుండటం విశేషం.

మంగళవారం జరిగిన నిరసనలో ఆందోళనకారులు సంప్రదాయ కన్నడ జెండాలతో వచ్చారు. నిరసనకారుల ఆందోళనలతో చాలా దూరం వరకు ట్రాఫిక్ నిలిచిపోయింది. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు భారీ ఎత్తున పోలీసులు మోహరించారు. అయితే నిరసనకారులు పోలీసులతో వాగ్వాదానికి దిగి రోడ్డుపై పడుకున్నారు. మహారాష్ట్ర మంత్రుల పర్యటన సరిహద్దులో శాంతిభద్రతలకు సవాలుగా మారుతుందని కర్ణాటక ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై అన్నారు. ఈ వివాదం ప్రస్తుతం సుప్రీంకోర్టు విచారణలో ఉన్నందున సమస్యను పరిష్కరించేందుకు మహా రాష్ట్ర ప్రభుత్వం చంద్రకాంత్ పాటిల్, శంభురాయ్ దేశాయ్‌ను సమన్వయ మంత్రులుగా నియమించింది.

# అనుపురం, చీర్లవంచ గ్రామాలను అర్బన్ మండలంలో కలపాలి



రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 6 (నేటినిజం ప్రతినిధి): వేములవాడ అర్బన్ గ్రామాలైన అనుపురం, చీర్లవంచ ను వేములవాడ టౌన్ 1లో కలిపినందున ఆ రెండు గ్రామాలను వెంటనే అర్బన్ మండలం లో కలపాలని మంగళవారం సిరిసిల్ల విద్యుత్ కార్యాలయంలో సెస్ ఎంపీ రామకృష్ణన కార్యాలయంలో రామకృష్ణ ను జడ్పీటీసీ మ్యాకల రవి తో పాటు అర్బన్ మండల ప్రజా ప్రతినిధులు ఆధ్వర్యంలో వేములవాడ అర్బన్ గ్రామాలైన అనుపురం, చీర్లవంచ ను వేములవాడ టౌన్ 1లో కలిపినందున ఆ రెండు గ్రామాలను వెంటనే అర్బన్ మండలం లో కలపాలని వినత పత్రం అందజేశారు. ఈ రెండు గ్రామాలను మార్చనట్లయితే మా అర్బన్ మండలం నుండి పెద్ద ఎత్తున ధర్నా చేస్తామని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఆర్ సి రావు, సర్పంచ్ లు వెంకటరమణ రావు, రంగు సత్తమ్మ రాములు, రేగులపాటి రాణి హరిచరణ్ రావు, ఊరడి రాంరెడ్డి, ఉపసర్పంచ్ శ్రీనివాస్, మచ్చ లక్ష్మణ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బాబాసాహెబ్ డాక్టర్ అంబేద్కర్ ఘనంగా వర్ధంతి వేడుకలు



రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 6 (నేటినిజం ప్రతినిధి): భారత రత్న బాబసాహెబ్ డా.అంబేద్కర్ 66 వ వర్ధంతి సందర్భంగా వేములవాడ పట్టణంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంబేద్కరమన రాజ్యాంగం లో వారు రచించిన ఆర్టికల్ 3 ద్వారానే మనకు తెలంగాణా రాష్ట్రం సాకారమయ్యింది! అంబేద్కర్ . తన పాఠశాల విద్య సమయంలోనే విచక్షనకు అంటరానితనానికి గురయిన అంబేద్కర్ మొక్కవోని దీక్షతో 1912 లొ బొంబాయి విశ్వవిద్యాలయంలో రాజకీయ ఆర్ధిక శాస్త్రంలో పట్టభద్రులయినారు. ఆ తరువాత అమెరికాలో ఎం ఎ , లండన్ లొ న్యాయ శాస్త్రం లొ పి హెచ్ డి పుర్తిచేసారు. భారత స్వతంత్రం తరువాత బాబసహేబ్ డా.అంబేద్కర్ మన మొట్టమొదటి న్యాయశాస్త్ర మంత్రిగా, తరువాత 29 ఆగస్టు రాజ్యాంగ రచనా కమిటీ చైర్మన్ గా భాద్యతలు స్వీకరించారు!

భారత రత్న, బాబసాహెబ్ డా.అంబేద్కర్ మొదట వ్రాసిన భారత రాజ్యాంగ ప్రతిని చూసి గ్రాన్విల్ ఆస్టిన్ (అమెరికా చరిత్రకారుడు, భారత రాజ్యాంగాన్ని తయారు చేసేటప్పుడు సహకరించిన వ్యక్తి) “ఈ రాజ్యాంగ ప్రతి అత్యంత ప్రముఖంగా ఒక సామాజిక సాక్షాధార పత్రంగా ఉన్నది” అని అభివర్ణించారు! బాబసాహేబ్ పొందుపరచిన రాజ్యాంగంలో ప్రప్రధమంగా పౌరులందరికీ పౌర స్వేచ్ఛల (ప్రతిఒక్కరికి తమ మతాన్ని పాటించే హక్కు, అంటరానితనాన్ని రద్దుచేయడం, తదుపరి అన్ని రకాలయిన వివక్షలను చట్ట పరంగా నిశేధించటం. డా.అంబేడ్కర్ మహిళలకు విస్తృతమయిన ఆర్థిక,సాంఘిక హక్కులకోసం అదేవిధంగా ఎస్ సి, ఎస్ టి, బి సి ల కోసం రెజర్వేషన్లను విజయవంతంగా ఆనాటి రాజ్యాంగ నిర్మాన పార్లమెంటులో ఆమోదింపచేయడంలో అత్యంత కీలక పాత్ర వహించారు! ఆ మన రాజ్యాంగం 26 నవంబరు 1949 లొ ఆమోదించబడింది.

ముఖ్యమంత్రి కె సి ఆర్ నాయకత్వంలొ బాబా సాహెబ్ గారి ఆశయాలను తెలంగాణా రాష్ట్రం అమలుపరచదానికి సంపూర్ణంగా కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి రాజు, మున్సిపల్ కమిషనర్, టౌన్ సీఐ వెంకటేష్, కౌన్సిలర్లు సిరిగిరి చందు, యాచమనేని శ్రీనివాసరావు, నరాల శేఖర్, ఉ జోగం శంకర్,, ఇ పప్పుల అజయ్, కొఆప్షన్స్ సభ్యులు బాబును సర్వర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పీర్ మహమ్మద్, టిఆర్ఎస్ నాయకులు పుల్కం రాజు,గడ్డం హనుమాన్లు,సలీం, లక్ష్మీరాజం, తదితరులు పాల్గొన్నారు

# రాణిస్తున్న మహిళల పట్ల వివక్షత చూపరాదు



మెదక్, డిసెంబర్ 6 నేటినిజం ప్రతినిధి): పురుషులతో సమానంగా అన్ని రంగాలలో రాణిస్తున్న మహిళల పట్ల వివక్షత చూపరాదని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ అన్నారు. నవంబర్ 25 న మహిళలపై హింస నిర్మూలన కోసం నిర్వహిస్తున్న అంతర్జాతీయ దినోత్సవంలో భాగంగా సంతకాల సేకరణ ఉద్యమం చేపట్టారు. అందులో భాగంగా మహిళా, శిశు సంక్షేమ శాఖ మంగళవారం కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ పై ప్రతిమ సింగ్ సంతకం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలపై హింసను నిర్మూలించాలని, వారిపై వివక్ష చూపరాదనే అంశంతో గత నవంబర్ 25 నుండి ఈ నెల 10 వరకు 16 రోజుల పాటు వివిధ ప్రచార కార్యక్రమాలు నిర్వహిసున్నామని అన్నారు. బుధవారం నుండి శుక్రవారం వరకు సెమినార్ల ద్వారా సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు, బాల్య వివాహాలు, పనిచేసే చోట లైంగిక వేధింపులు, స్త్రీలపై జరుగుతున్న హింసలను ఎలా అరికట్టాలి, ప్రభుత్వం చట్టాల ద్వారా కల్పించిన హక్కులపై జిల్లా వ్యాప్తంగా అవగాహన కలిగిస్తామని అన్నారు. మహిళలకు సమస్యలు ఎదురైతే 181 హెల్ప్ లైన్ కు, బాలికలైతే 1098 హెల్ప్ లైన్ కు సమస్యలు తెలిపితే అధికారులు తగు చర్యలు తీసుకుంటారని ప్రతిమ సింగ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా శిశు, వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమాధికారి బ్రహ్మాజీ, మహిళా శక్తి కేంద్రం అధికారి సంతోషి, డిప్యూటీ జిల్లా వైద్యాధికారి విజయనిర్మల, డాక్టర్ నవీన్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుపై జామకాయలు అమ్ముతున్న వృద్ధురాలికి పోలీస్ అధికారి ఆసరా

భోపాల్, డిసెంబర్ 6: రోడ్డు పక్కన ఎండలో జామకాయలు అమ్ముతున్న వృద్ధురాలికి ఓ పోలీస్ అధికారి భరోసాగా నిలిచిన వీడియో అందరినీ ఆకట్టుకుంటోంది. బుందేలి బుచర్ అనే పేజ్ ట్విట్టర్‌లో ఈ వీడియోను షేర్ చేయగా ఇప్పుడది వైరల్‌గా మారింది. ఈ వీడియోలో రోడ్డుపక్కన ఓ పెద్దావిడ కిలో రూ.20 చొప్పున జామకాయలు అమ్ముతూ కనిపిస్తోంది.

కారులో వెళుతూ ఆమెను చూసిన పోలీస్ అధికారి వాహనాన్ని ఆపి ఆమెను మాటల్లో దింపుతాడు. ఎండలో ఒంటరిగా జామకాయలు ఎందుకు అమ్ముతున్నావని అడుగుతాడు. వీడియో చివరిలో ఆమెకు రూ. వంద ఇచ్చి ఇంటికి వెళ్లి విశ్రాంతి తీసుకోవాలని కోరడం నెటిజన్ల హృదయాలను తాకింది. మధ్యప్రదేశ్‌లోని దమోహ్‌లో ఈ ఘటన జరగ్గా, అవధేష్ కుమార్ దూబే అనే పోలీస్ అధికారి వృద్ధురాలికి ఆసరాగా నిలిచారు.

ఈ వీడియోను ఇప్పటివరకూ రెండు లక్షల మందికి పైగా వీక్షించారు. పోలీస్ అధికారి దయతో వ్యవహరించిన తీరు అద్భుతమని ఓ యూజర్ కొనియాడగా, సాయం చేసిన వ్యక్తి తన ముఖం కనిపించకుండా ఉండటం ఈ వీడియోలో బెస్ట్ పార్ట్ అని మరో యూజర్ కామెంట్ చేశారు.

# 11న కవితను ప్రశ్నించనున్న సీబీఐ

హైదరాబాద్ డిసెంబర్ 6 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );ఢిల్లీ మద్యం కేసులో ఎమ్మెల్సీ కవిత ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో కవిత ఈ నెల 6న సీబీఐ ముందు విచారణకు హాజరు కావాల్సి ఉంది. అయితే సీఎం కేసీఆర్ 7వ తేదీ జగిత్యాలలో పర్యటిస్తుండడంతో, ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నందున తాను విచారణకు హాజరుకాలేనని కవిత సీబీఐకి సమాచారం పంపారు. 11, 12, 14, 15వ తేదీల్లో ఏ రోజైనా విచారణకు హాజరవుతానని సీబీఐకి మెయిల్ చేశారు. 11వ తేదీన విచారణకు వస్తామని సీబీఐ కవితకు సమాచారం పంపింది.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలి -డాక్టర్ వడ్లూరి శ్రీనివాస్, ప్రిన్సిపాల్



రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 6 (నేటినిజం ప్రతినిధి): భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తి, ఆలోచనలను, ఆశయాలను అనుగుణంగా నడుచుకోవాలని అగ్రహారం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వడ్లూరి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం స్థానిక అగ్రహారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 66వ వర్ధంతి వేడుక లని కళాశాల చరిత్ర, రాజనీతి శాస్త్రం మరియు ఐక్యూఏసీ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలోఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వడ్లూరి శ్రీనివాస్, అధ్యాపకులు మరియు ఆఫీస్ సిబ్బంది డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వడ్లూరి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రపంచం గర్వించదగ్గ ప్రముఖులలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ముఖ్యుడని పేర్కొన్నారు. భారతదేశంలో అనేక రకాలైన వ్యవస్థలకు రూపకల్పన చేసి ప్రపంచం నలదిక్కుల దేశ ఔన్నత్యాన్ని చాటి చెప్పారని ఆయన గుర్తుచేశారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాజ్యాంగ శిల్పిగా, ప్రముఖ న్యాయవాదిగా, ఆర్థిక శాస్త్రవేత్తగా, రాజకీయ నేతగా, సంఘసంస్కర్తగా మరియు కుల నిర్మూలన కోసం ఎంతో కృషిచేసిన మహోన్నత భావాలు కలిగిన గొప్ప వ్యక్తిగా కొనియాడారు. ఈకార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టి. శ్రీనివాస్, చరిత్ర అధ్యాపకులు డాక్టర్ ప్రభాకర్, రాజనీతిశాస్త్ర అధ్యాపకురాలు డాక్టర్ రమాదేవి, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ వెంకటేశ్వర్లు, అకాడమిక్ కోఆర్డినేటర్ మధు రాజేష్, కళాశాల అధ్యాపకులు డాక్టర్ అప్సారీ ఉస్మాని, డాక్టర్ ఎమ్. మల్లారెడ్డి, కె. రాజేశ్, డాక్టర్ ఎన్. శ్రీనివాసులు, వై. నారాయణ, వై. నర్సయ్య, కరుణ, మధుబాబు, దీపిక, అర్జున్, రమేశ్ బాబు, ఫకీర్ బాబా మరియు అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు

# తూప్రాన్, చేగుంట లలో ప్రగతిలో ఉన్న డబుల్ బెడ్ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించి పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

మెదక్, డిసెంబర్ 6 నేటినిజం ప్రతినిధి): తూప్రాన్, చేగుంట లలో ప్రగతిలో ఉన్న డబుల్ బెడ్ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించి పనులు వేగవంతంగా పూర్తి చేయవలసినదిగా అదనపు కలెక్టర్ రమేష్ పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం అదనపు కలెక్టర్ రమేష్ మనోహరాబాద్ మండలం ముప్పిరెడ్డిపల్లిలో తెలంగాణా రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ కు భూములు అప్పగించిన రైతులకు ఇళ్ల స్థలాలు అందజేయుటకు గాను గుర్తించిన స్థలంలో హద్దులు ఏర్పాటు చేసి రోడ్లు వేయుటకు గాను ఈ నెల 20 లోగా లే అవుట్ ప్లాన్ రూపొందించవలసినదిగా అధికారులకు సూచించారు. అనంతరం కూచారం గ్రామంలో పర్యాటకానికి సంబంధించి స్థలాన్ని గుర్తించారు. ఆ తరువాత తూప్రాన్, చేగుంట లో చివరిదశలో ఉన్న డబుల్ బెడ్ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు.

ఈ సందర్భంగా తూప్రాన్ లో విద్యుత్ స్థంబాలు, విద్యుత్ మీటర్ ఏర్పాటు సమస్యలను గుర్తించి సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను వెంటనే పరిష్కరించారు. అనంతరం చేగుంట లో డబుల్ బెడ్ ఇళ్ల ప్రగతిని సమీక్షించి ప్లంబర్ పనులు వెంటనే పూర్త చేసి ప్రారంభానికి సిద్ధం చేయవలసినదిగా ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భాంగా మాట్లాడుతూ వచ్చే జనవరి 15 నాటికి నిర్మాణం చివరి దశలో ఉన్న ఇళ్లను త్వరితగతిన పూర్తి చేసి లబ్దిదారులకు అందించాలని కృత నిశ్చయంతో ఉందని, అందుకనుగుణంగా పనులను వేగవంతం చేస్తూ కాలనీకి అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టి.ఎస్.ఐ.ఐ.సి. జోనల్ మేనేజర్ అనురాధ, ఆర్.డి.ఓ. సాయి రామ్, తహశీల్ధార్ బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద యువతికి కంటి వైద్యం కొరకు 10001/- విరాళం..

## -మై వేములవాడ చారిటబుల్ చారిటబుల్ ట్రస్ట్.




వేములవాడ పట్టణం భవానీ నగరుకు చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన పెరుక మానస కంటి పొర కరుగుతూ అత్యవసరంగా ఆపరేషన్ చేయాల్సిన అవసరం ఏర్పడింది. గతంలో కూడా కంటిపొరకు సంబంధించిన ఆపరేషన్ ఫెయిల్ అవడం, ఇప్పుడు ఎల్.వి.ప్రసాద్ ఐ హాస్పిటల్ హైదరాబాదులో ఆపరేషన్ చేయుటకు దాదాపు 50వేల రూపాయలు అత్యవసరం ఏర్పడడంతో ఏమి చేయాలో దిక్కుతోచని స్థితిలో మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు వారిని సంప్రదించండి అని పలువురు సలహా ఇవ్వడంతో మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు వారిని సంప్రదించడం జరిగింది.

నిరుపేదరికంలో ఉన్న పెరుక మానసను పోషించే తండ్రి కూడా లేడు. అంత ఖర్చు భరించే స్థితి మానస లేదు దాతల కోసం ఎదురు చూస్తున్నారని తెలుసుకొని మైవేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా దాతల నుండి విరాళాలు సేకరించి 10001/- పది వేల ఒక్కరూపాయి మంగళవారం రోజున వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.

ఇట్టి కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మధు మహేష్, నగుబోతు రవీందర్, గొంగళ్ళ రవికుమార్, తోట రాజు, వోడ్యాల వేణు, డాక్టర్ బెజ్జంకి రవీందర్, నాగుల చంద్రశేఖర్, మహమ్మద్ అబ్దుల్ రఫీక్, భస్మాంగి బస్వరాజు, జూలపెల్లి రాజు, ప్రతాప నటరాజు, పొలాస రాజేందర్, చల్లా సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్ 2023 జిల్లా దేశంలో మొదటి స్థానం నిలవడం పట్ల సంబరాలు

## - పరిశుధ్య కార్మికులను సన్మానించి సర్పంచ్ నవీన రాజు

రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 6 (నేటినిజం ప్రతినిధి): స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్ గ్రామీణ్ 2023 4 స్టార్ విభాగంలో రాజన్న సిరిసిల్ల జిల్లాకు దేశంలోనే మొదటి స్థానం దక్కడం పట్ల వేములవాడ అర్బన్ మండలం ఆరే పల్లి గ్రామం లో సర్పంచ్ నవీన రాజు ఆధ్వర్యంలో మంగళవారం పారిశుధ్య కార్మికులకు సేవలను గుర్తిస్తూ ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.




Printed, Published and own ed by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telang ana. Published at SRT-74, Jaw ahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. RNI No.52865/93.
E-mail :netinijam93@gmail.com.